teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 42 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 17 జూలై 2025 | పేజీలు : 08 | వెల ‘ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## వర్షాకాల సమావేశాలకు ముందు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు

**జూలై 21 నుండి వర్షాకాల సమావేశాల ప్రారంభం**



న్యూ ఢిల్లీ, జులై 16 (తీన్మార్ న్యూస్): పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు ప్రభుత్వం ఆదివారం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో, పార్లమెంట్ ఉభయ సభలు సజావుగా సాగేందుకు ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీల సహకారాన్ని కోరుతుంది. ఈ నెల 21 నుండి వచ్చే నెల 21 వరకు వర్షాకాల సమావేశాలు జరుగుతాయి. ఈ సమావేశాల్లో, అనేక ముఖ్యమైన చట్టాలను చర్చ మరియు ఆమోదం కోసం చేపట్టనున్నారు.



# తెలంగాణలో బీసీ రిజర్వేషన్లపై ఉత్కంఠ

- అభ్యంతరాలు వ్యక్తం చేస్తే రిజర్వేషన్ల పెంపు నిలుపుదల
- 42% బీసీ రిజర్వేషన్ల భవితవ్యం..?
- సర్వత్రా గవర్నర్ నిర్ణయంపై నెలకొన్న ఆందోళన
- బీసీ రిజర్వేషన్ల చుట్టూ పొలిటికల్ వార్
- బీజేపీ అభ్యంతరాలు.. ప్రభుత్వ ప్రయత్నాలు
- ఈ నేపథ్యంలో రాజ్‌భవన్‌కు చేరిన ఆర్డినెన్స్



తెలంగాణ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఆర్డినెన్స్‌పై గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ నిర్ణయం కీలకం కానుంది. గవర్నర్ ఆమోదం లభిస్తేనే ఈ రిజర్వేషన్లు అమల వుతాయి. ఒకవేళ ఆయన తిరస్కరించినా లేదా అభ్యంతరాలు వ్యక్తం చేసినా రిజర్వేషన్ల పెంపు నిలిచిపోయే ప్రమాదం ఉంది.

# స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**ఎన్నికలకలు ఏ క్షణాన అయినా రావొచ్చు**

**ఎన్నికల మెటీరియల్ సిద్ధం చేయాలి**

**తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ**



తెలంగాణ బ్యూరో, జులై 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మరో ఎన్నికల పోరుకు సిద్ధం కానుంది. తెలంగాణాలో స్థానిక సంస్థల ఎన్నికలకలు ఏ క్షణాన అయినా రావొచ్చు అని తెలుస్తోంది. ఎన్నికలకు అంతా సిద్ధంగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల మెటీరియల్ సిద్ధం

మిగతా 2 లో



## కాళేశ్వరం అవినీతి ఇంజనీర్లపై ఈడీ గురి

**అక్రమ ఆస్తులపై ముమ్మర విచారణ**

**డెస్టినేషన్ వెడ్డింగ్‌లు, కంపెనీల్లో పెట్టుబడులపై నిఘా**

హైదరాబాద్, జూలై 16 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ప్రవేశించనుంది. ప్రభుత్వ నిధులను సొంత కంపెనీల్లో పెట్టుబడులుగా మళ్లించడం, విదేశాల్లో ఖరీదైన వివాహాలు నిర్వహించడం వంటి అంశాలపై ఈడీ ఇప్పటికే వివరాలు సేకరించింది. మాజీ ఈఎన్‌సీ మురళీధర్ రావు కుమారుడు అభిషేక్ రావు కంపెనీల్లో భారీగా వచ్చిన పెట్టుబడులు, అలాగే ఈఈ నూనె శ్రీధర్ కుమారుడి థాయ్‌లాండ్

మిగతా 2 లో

## 25 వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు కావాలి

**అయ్యేంత వరకు తెలంగాణ జాగృతి పోరాటం ఆగదు**

**ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు**



హైదరాబాద్, జులై 16 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో 25 వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అయ్యేంత వరకు తెలంగాణ జాగృతి పోరాటం ఆగదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బుధవారం బంజారాహిల్స్‌లోని తన నివాసంలో యూపీఎఫ్ నాయకులు, 72 కులాల ప్రతినిధులతో

మిగతా 2 లో



## వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు

**AI ఆధారిత సాగుతో తెలంగాణ సరికొత్త అడుగులు**

**AI, రోబోటిక్స్, IoT లతో వ్యవసాయంలో ఆధునికత**

తెలంగాణ బ్యూరో, జూలై 16 (తీన్మార్ న్యూస్): ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నేల నాణ్యత, పంట ఎదుగుదల, చీడపీడల ఉ నికిని స్కాన్ చేసి, పురుగుమందులు, ఎరువుల వినియోగాన్ని సూచిస్తుంది. మెషిన్ లెర్నింగ్ కలుపు మొక్కలను గుర్తించి, కంప్యూటర్ విజన్ ద్వారా రోబోలు వాటిని

మిగతా 2 లో

## హెచ్‌సీఏ కుంభకోణం కేసులో కీలక పరిణామం

**నిందితులను కస్టడీ కోరిన సీఐడీ అధికారులు**

హైదరాబాద్, జులై 16 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆర్థిక కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. హెచ్‌సీఏ స్కామ్‌లో అరెస్టు చేసిన నలుగురు నిందితులతో సహా అధ్యక్షుడు జగన్మోహన్ రావుకు, సీఐడీ అధికారులు కస్టడీ కోరింది. దీనితో మల్కాజ్‌గిరి కోర్టు ఆరు రోజుల కస్టడీకి

మిగతా 2 లో



## ముగిసిన రాష్ట్రాల మధ్య జల అంశాలపై చర్చ

**భేటీలో ముఖ్యంగా 4 అంశాలు చర్చ జరినట్లు సమాచారం**

తెలంగాణ బ్యూరో, జులై 16 (తీన్మార్ న్యూస్): తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న జల అంశాలపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు సమావేశం ముగిసింది. ఇరు రాష్ట్రాల ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం అజెండాలో చేర్చింది. ఈ భేటీ అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బనకచర్ల కడతామనే చర్చ రానపుడు, ఆపమనే చర్చనే రాదన్నారు. అయినా కేంద్ర ప్రభుత్వ సంస్థలే బనకచర్లకు

మిగతా 2 లో

## సీఎం రేవంత్ మేడిగడ్డపై చర్చకు రావాలి



02

**చర్చ మేడిగడ్డ మీదనే పెడదాం**

**కేటీఆర్ మరో సంచలన సవాల్**



## కెసిఆర్‌తో హరీష్ రావు కీలక సమావేశం

**ప్రత్యక్ష పోరాటానికి బీఆర్ఎస్ సిద్ధమవుతోన్నట్లు సమాచారం**

హైదరాబాద్, జులై 16 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లోని నందినగర్ నివాసంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుతో మాజీ

మిగతా 2 లో

## తీన్మార్ మల్లన్నకు సిట్ సమన్లు

**ట్యాపింగ్ లో తీన్మార్ మల్లన్న ఫోన్ ఉన్నట్లు గుర్తించిన సిట్**

**ఆయన వాంగ్మూలం నమోదు చేయనున్న అధికారులు**



హైదరాబాద్, జులై 16 (తీన్మార్ న్యూస్): ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు ముందుకు సాగుతున్నా కొద్దీ ట్యాపింగ్ వ్యవహారంలో బాధితుల సంఖ్య మరింత పెరుగుతోంది. ఇప్పటి వరకు 269 మంది బాధితుల స్టేట్‌మెంట్‌ను సిట్ రికార్డ్ చేసినట్లుగా

మిగతా 2 లో

## డిప్యూటీ సీఎం భట్టితో ఫ్రాన్స్ కాన్సులేట్ బృందం భేటీ



02

**పరిశ్రమల స్థాపనకు తెలంగాణ అనకూల రాష్ట్రం**

**ఈ మేరకు బృందానికి సూచనలు చేసిన భట్టి**




## AI ప్రశంస దినోత్సవాన్ని జరుపుకుంటున్న భారత్

న్యూ ఢిల్లీ, జులై 16 (తీన్మార్ న్యూస్): భారతదేశంలో బుధవారం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రశంస దినోత్సవాన్ని జరుపుకున్నారు. ప్రపంచ ఏఐ రంగంలో దేశం యొక్క

మిగతా 2 లో

# తెలంగాణలో బీసీ రిజర్వేషన్లపై ఉత్కంఠ




తెలంగాణ బ్యూరో, జూలై 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఆర్డినెన్స్‌పై గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ నిర్ణయం కీలకం కానుంది. గవర్నర్ ఆమోదం లభిస్తేనే ఈ రిజర్వేషన్లు అమలవుతాయి. ఒకవేళ ఆయన తిరస్కరించినా లేదా అభ్యంతరాలు వ్యక్తం చేసినా రిజర్వేషన్ల పెంపు నిలిచిపోయే ప్రమాదం ఉంది. ఈ ఆర్డినెన్స్‌పై గవర్నర్ సంతకం చేస్తారా, లేదా న్యాయ, రాజ్యాంగ పరిశీలనకు పంపుతారా అనేది ఆసక్తికరంగా మారింది. రాజ్యాంగ పరిశీలనకు పంపితే నిర్ణయం ఆలస్యమయ్యే అవకాశం ఉంది. గవర్నర్ తిరస్కరిస్తే ప్రభుత్వం ఎలా ముందుకు వెళ్తుందనే దానిపై కూడా ఉత్కంఠ నెలకొంది.

బీసీ రిజర్వేషన్ల చుట్టూ పొలిటికల్ వార్: బీజేపీ అభ్యంతరాలు

తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశంపై రాజకీయ రగడ కొనసాగుతోంది. ముస్లింలను బీసీ జాబితాలో చేర్చడాన్ని తాము ఒప్పుకోబోమని, అలాంటి బిల్లును రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపిస్తే తిరస్కరిస్తామని తెలంగాణ బీజేపీ స్పష్టం చేస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో ముస్లింలకు 10% రిజర్వేషన్లు అమలు చేయడం దారుణమని బీజేపీ నేతలు విమర్శిస్తున్నారు. ముస్లింలను బీసీ రిజర్వేషన్ల జాబితా నుంచి తొలగించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరిస్తున్నారు.

**ప్రభుత్వ ప్రయత్నాలు: ఆర్డినెన్స్ రాజ్‌భవన్‌కు చేరిక**

ప్రభుత్వం మాత్రం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపు అంశాన్ని తీవ్రంగా పరిగణించి వేగంగా ముందుకెళ్తోంది. అందులో భాగంగానే ఆర్డినెన్స్ ఫైల్ రాజ్‌భవన్‌కు చేరింది. సంబంధిత మంత్రి, ముఖ్యమంత్రి సంతకాలు చేసిన తర్వాత గవర్నర్‌కు ఆర్డినెన్స్ ఫైల్‌ను పంపారు. 285(%ూ%) సెక్షన్‌లో సవరణ చేస్తూ, ఎటువంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా ముసాయిదా డ్రాఫ్ట్‌ను గవర్నర్‌కు అందించారు. గవర్నర్ ఆమోదం రాగానే ఆర్డినెన్స్ నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే, గవర్నర్ ఏ నిర్ణయం తీసుకుంటారన్న దానిపైనే ఇప్పుడు అందరి దృష్టి ఉంది.




# వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు




మొదటి పేజీ తరువాయి

తొలగిస్తాయి. IoT సెన్సార్లు వాతావరణ పరిస్థితులను పర్యవేక్షిస్తూ నీటిపారుదలని నియంత్రిస్తాయి. పంట కోత, గ్రేడింగ్, మార్కెటింగ్ అవకాశాలను కూడా AI నిర్దేశిస్తుంది.

**తెలంగాణలో డిజిటల్ వ్యవసాయం వైపు అడుగులు**

అమెరికా, ఇజ్రాయెల్, జర్మనీ వంటి దేశాలలో జరిగే అధునాతన వ్యవసాయం ఇప్పుడు తెలంగాణలోనూ కార్యరూపం దాల్చనుంది. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి మానవ రహిత వ్యవసాయాన్ని సాధించాలనే లక్ష్యంతో హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లోని ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఎస్బీఐ ఏఐ, రోబోటిక్స్, ఐవోటీ పవర్డ్ స్మార్ట్ అగ్రికల్చర్ ల్యాబ్ (ఎస్బీఐ ఏఆర్ఐ ఎస్ఏ) ఏర్పాటు చేస్తున్నారు. దేశంలోనే తొలిసారిగా నెలకొల్పుతున్న ఈ ప్రయోగశాలకు ఎస్బీఐ $15 కోట్లు సమకూరుస్తోంది.

**ఎస్బీఐ ఏఆర్ఐ ఎస్ఏ ల్యాబ్: పరిశోధన, శిక్షణ, ఆవిష్కరణల కేంద్రం**

వ్యవసాయ వర్సిటీ పరిధిలోని డిజిటల్ వ్యవసాయ కేంద్రంలో ఒక ఎకరం స్థలంలో ఏర్పాటు చేస్తున్న ఈ ల్యాబ్ త్వరలో అందుబాటులోకి వస్తుంది. ఈ ల్యాబ్ ద్వారా సేద్యంలో ఉత్తమ పద్ధతులను ప్రోత్సహించడంతో పాటు, రైతులు, విద్యార్థులు, పరిశోధకులు, ఆవిష్కర్తల కోసం నైపుణ్య అభివృద్ధి కేంద్రం, AI, డ్రోన్, రోబోటిక్స్, మెకాట్రానిక్స్ ల్యాబ్‌లు, లైవ్ డెమో కేంద్రం, ఆటోమేటెడ్ ఫార్మ్ మెషినరీ తయారీ-విస్తరణ కేంద్రం, డ్రోన్ అకాడమీ వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు.

**భవిష్యత్ వ్యవసాయానికి యువతను సన్నద్ధం చేయుట**

ఈ పరిశోధనశాల వేదికగా అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు డిజిటల్ అగ్రికల్చర్‌లో ఇంటర్న్‌షిప్‌లు, ఎమ్మెస్సీ, ఎంటెక్ విద్యార్థులకు పరిశోధనలకు అవకాశాలు కల్పిస్తారు. గ్రామీణ యువతకు నైపుణ్య కార్యక్రమాలు, రైతులకు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఐఐటీ, ట్రిపుల్ ఐటీ, బిట్స్ పిలానీ వంటి సంస్థలతో పాటు అగ్రివర్సిటీలోని అగ్రిహబ్ ఇంక్యుబేషన్‌లో ఉన్న అంకుర సంస్థల సహకారం కూడా తీసుకోబడుతుంది.

**తెలంగాణను డిజిటల్ వ్యవసాయ రాష్ట్రంగా మార్చడమే లక్ష్యం**

ఈ ఆధునాతన ప్రయోగశాల తెలంగాణను డిజిటల్ వ్యవసాయ రాష్ట్రంగా మార్చడానికి, అన్నదాతలకు ఉన్నత సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడానికి దోహదపడుతుంది. 2047 నాటికి పూర్తిగా మానవ రహిత వ్యవసాయం, రోబోలు, డ్రోన్‌ల సహాయంతో పంట పండించే విధంగా రాజేంద్రనగర్‌లోని ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ల్యాబ్‌లో పరిశోధనలు ముమ్మరంగా సాగుతున్నాయి.

# ముగిసిన రాష్ట్రాల మధ్య జల అంశాలపై చర్చ

మొదటి పేజీ తరువాయి

అభ్యంతరం తెలిపాయని గుర్తించారు. ఈ భేటీలో ముఖ్యంగా 4 అంశాలు చర్చించామని తెలిపారు. కృష్ణా నీటి వాడకానికి టెలిమెట్రీ ఏర్పాటు చేయడానికి ఏపీ ఒప్పుకుంది. శ్రీశైలం ప్రాజెక్టులో ఏర్పడిన డ్యామేజీని సవరించడానికి చర్యలు చేపడతాం. ఏపీలో కృష్ణా బోర్డు, తెలంగాణ గోదావరి బోర్డు ఏర్పాటుకు రెండు రాష్ట్రాలు సుముఖం అన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య పెండింగ్ లో ఉన్న అంశాలపై ఉన్నతాధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని, వివాదాలను పరిష్కరించుకుంటామని తెలియజేశారు. ఇది అపెక్స్ మీటింగ్ కాదని, సాధారణ సమావేశం అన్నారు. కేసీఆర్ తెలంగాణ నీటి హక్కులను ఏపీకి గంప గుత్తగా ఇచ్చారని, వాటి వల్ల ఏర్పడిన వివాదాలనే ఇప్పుడు పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రతిపక్షాలు కావాలని రాద్ధాంతం చేస్తాయని, కానీ వాటిని మేము పట్టించుకోమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసారు. కాగా ఈ భేటీకి తెలంగాణ, ఏపీ జలవనరుల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఇరు రాష్ట్రాల సీఎస్‌లు, జలవనరుల శాఖ కార్యదర్శులు, ఇంజినీర్లు హాజరయ్యారు.

# తీన్మార్ మల్లన్నకు సిట్ సమన్లు



మొదటి పేజీ తరువాయి

తెలుస్తోంది. దాదాపు 4,200లకు పైగా ఫోన్లు ట్యాప్ అయినట్లుగా అధికారులు గుర్తించారు. అందులో అన్ని పార్టీల నాయకులు, గవర్నర్లు, హైకోర్టు జడ్జిలు, మీడియా, సినీ, ఫార్మా, ఐటీ ప్రముఖులు కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే సాధారణ ఎన్నికల్లో భాగంగా ప్రభాకర్ రావు టీమ్ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ ఫోన్‌ను కూడా ట్యాపింగ్ చేసినట్లుగా అధికారులు గుర్తించారు. దీంతో కేసులో విచారణకు హాజరై వాంగ్మూలం ఇవ్వాల్సిందిగా తీన్మార్ మల్లన్న సిట్ సమాచారం అందజేసింది. ఈ మేరకు నేడు మల్లన్న జూబ్లీహిల్స్ పీఎస్‌కు వెళ్లి స్టేట్‌మెంట్ ఇవ్వనున్నారు.

# కాళేశ్వరం "అవినీతి" ఇంజనీర్లపై ఈడీ గురి



మొదటి పేజీ తరువాయి

డెస్టినేషన్ వెడ్డింగ్ ఖర్చులపై ఈడీ విచారణ చేపట్టనుంది. కాళేశ్వరం కేసులో ఇంజనీర్ల అవినీతితో పాటు నగదు లావాదేవీలపై ఈడీ దృష్టి సారించడం ఇదే మొదటిసారి. నూనె శ్రీధర్, మురళీధర్ రావు, హరిరామ్ నాయక్‌లకు సంబంధించిన అవినీతి కేసు వివరాలను ఏసీబీ నుండి ఈడీ కోరింది.

**మురళీధర్ రావు ఆస్తుల చిట్టా: ఏసీబీ దాడులు, అరెస్ట్**

కాళేశ్వరం పనులను పర్యవేక్షించిన ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధర్ రావుపై ఏసీబీ దృష్టి సారించి, ఆయనకు చెందిన పన్నెండు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించి భారీగా ఆస్తులను గుర్తించింది. కొండాపూర్, బంజారాహిల్స్, యూసుఫ్‌గూడ, బేగంపేటలలో ఫ్లాట్‌లు, కోకాపేటలో ఖరీదైన ఫ్లాట్‌తో పాటు మరో చోట పదకొండు ఎకరాల భూమిని గుర్తించారు. ఈయనను ఏసీబీ అధికారులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. ఇంకా బయటపడాల్సిన ఆస్తులు ఉన్నాయని సమాచారం.

**హరిరామ్ నాయక్ అక్రమాస్తులు: 14 చోట్ల సోదాలు, జైలుకు**

ఈ ఏడాది ఏప్రిల్‌లో మరో మాజీ ఇంజనీర్ ఇన్ చీఫ్ భూక్యా హరిరామ్ నాయక్ ఇల్లు సహా 14 ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు నిర్వహించింది. షేక్‌పేట్ కొండాపూర్‌లో రెండు లగ్జరీ విల్లాలు, శ్రీనగర్ కాలనీ, మాదాపూర్, నార్సింగిలో మూడు ఫ్లాట్‌లు, అమరావతిలో వాణిజ్య స్థలం, సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలో 28 ఎకరాల వ్యవసాయ భూమి, పటాన్‌చెరులో 20 గుంటల భూమి, శ్రీనగర్ కాలనీలో రెండు ఇళ్ళు, బొమ్మలరామరం మండలంలో 6 ఎకరాల మామిడి తోటతో కూడిన ఫామ్‌హౌస్, కొత్తగూడెంలో నిర్మాణంలో ఉన్న భవనంతో పాటు పలు రకాల ఆస్తులు, బంగారాన్ని ఏసీబీ స్వాధీనం చేసుకుంది. హరిరామ్ నాయక్‌ను ఏసీబీ అరెస్టు చేసి జైలుకు పంపింది.

**నూనె శ్రీధర్ ఇళ్లలో రూ. 60 కోట్ల ఆస్తులు: బహిరంగ మార్కెట్‌లో రూ. 500 కోట్లకు పైగా**

జూన్‌లో కాళేశ్వరం నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ఇంజినీర్ నూనె శ్రీధర్ ఇంటిపైనా ఏసీబీ దాడులు చేసింది. ఆయన ఇంటితో సహా 14 ప్రాంతాల్లో నిర్వహించిన సోదాలలో రూ. 60 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించారు. ప్రభుత్వ రేటు ప్రకారం ఇది రూ. 60 కోట్లు కాగా, బహిరంగ మార్కెట్‌లో దీని విలువ ఐదు వందల కోట్లకు పైగా ఉంటుందని అంచనా వేస్తున్నారు.

**అవినీతి నిధుల మళ్లింపుపై ఈడీ ప్రధాన దృష్టి**

అవినీతిపై ఏసీబీ అధికారులు కేసులు నమోదు చేసినప్పటికీ, అక్రమంగా సంపాదించిన ఈ డబ్బులను చట్ట విరుద్ధంగా చెలామణి చేయడంపై ఈడీ దృష్టి సారిస్తుంది. విదేశాల్లో నిర్వహించిన డెస్టినేషన్ వెడ్డింగ్‌లు, బ్లాక్ మనీని వైట్ చేసుకోవడానికి కంపెనీలు ఏర్పాటు చేసినట్లు గుర్తించడంతో ఈడీ ఈ వ్యవహారంలోకి ప్రవేశిస్తోంది.

# AI ప్రశంస దినోత్సవాన్ని జరుపుకుంటున్న భారత్




మొదటి పేజీ తరువాయి

పెరుగుతున్న పాత్రను ఈ దినోత్సవం జరుపుకుంటుంది. బెంగళూరు మరియు హైదరాబాద్ వంటి టెక్ హబ్‌ల నుండి గ్రామీణ ప్రాంతాల వరకు, ఏఐ దేశంలో ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, పాలన మరియు పరిశ్రమలను మారుస్తోంది. భారతదేశం ఏఐలో పురోగతి సంవత్సరాల ప్రణాళిక మరియు మద్దతు ఫలితంగా ఉంది. ప్రభుత్వ ఏఐ ఫర్ ఆల్ విజన్ మరియు ఏఐ కోసం జాతీయ వ్యూహం ఏఐని ఆర్థిక వృద్ధికి మాత్రమే కాకుండా, జీవితాలను మెరుగుపరచడానికి, చేరికను నిర్ధారించడానికి మరియు సమానత్వాన్ని ప్రోత్సహించడానికి కూడా ఉపయోగించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. భారతదేశ ఏఐ ప్రయాణం 1960లలో ప్రారంభ కంప్యూటర్ సైన్స్ పరిశోధనతో ప్రారంభమైంది. 1986లో నాలెడ్జ్-బేస్డ్ కంప్యూటర్ సిస్టమ్స్ ప్రాజెక్ట్‌తో ఒక ప్రధాన అడుగు పడింది. 1990లలో, %జ-ణూజ% వంటి సంస్థలు సూపర్ కంప్యూటింగ్ మరియు ప్రారంభ ఏఐ పనులను అభివృద్ధి చేశాయి. 2000ల నాటికి, %ఐజూ%, ఇన్ఫోసిస్ మరియు విప్రో వంటి ఐటీ కంపెనీలు ఏఐ లో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించాయి, విశ్వవిద్యాలయాలు బలమైన ప్రతిభ సమూహాన్ని నిర్మించాయి. 2015లో డిజిటల్ ఇండియా పురోగతి మరియు నీతి ఆయోగ్ యొక్క 2018 ఏఐ వ్యూహం వృద్ధిని వేగవంతం చేశాయి. నేడు, భారతదేశం ప్రపంచ ఏఐ నాయకుడిగా మారుతోంది. దాని సాఫ్ట్‌వేర్ ప్రతిభ మరియు పెద్ద డేటా సెట్‌లకు ప్రాప్యత ప్రభావవంతమైన ఏఐ పరిష్కారాలను సృష్టించడంలో సహాయపడతాయి. భారతదేశ విభిన్న అవసరాలు వ్యవసాయం మరియు ఆరోగ్య సంరక్షణ నుండి ట్రాఫిక్ నియంత్రణ మరియు ప్రజా సేవల వరకు ఏఐ కోసం వాస్తవ ప్రపంచ పరీక్షను కూడా అందిస్తాయి.

ఈ వృద్ధికి మద్దతుగా, ప్రభుత్వం స్కిల్ ఇండియా ఏఐ పోర్టల్, నేషనల్ ఏఐ స్కిల్లింగ్ ప్రోగ్రామ్ మరియు ఏఐ యూత్ బూట్‌క్యాంప్ వంటి కార్యక్రమాలను ప్రారంభించింది. ఈ కార్యక్రమాలు విద్యార్థులు మరియు కార్మికులకు శిక్షణ, సర్టిఫికేషన్లు మరియు ఆచరణాత్మక ప్రాజెక్టులను అందిస్తాయి. సాంప్రదాయ పరిశ్రమలను ప్రోత్సహించడానికి వృత్తి కేంద్రాలు కూడా ఏఐ సాధనాలను స్వీకరిస్తున్నాయి. విద్య మరియు పరిశ్రమలను అనుసంధానించే నిధుల కార్యక్రమాలు మరియు కొత్త కేంద్రాల ద్వారా ప్రభుత్వం %ూ×% పరిశోధనలో కూడా పెట్టుబడి పెడుతోంది. గూగుల్, మైక్రోసాఫ్ట్ మరియు ఐబిఎం వంటి టెక్ దిగ్గజాలతో భాగస్వామ్యాలు భారతదేశం ప్రపంచ పరిణామాలతో అనుసంధానించబడటానికి సహాయపడుతున్నాయి.

# కెసిఆర్‌తో హరీష్ రావు కీలక సమావేశం



మొదటి పేజీ తరువాయి

మంత్రి హరీష్ రావు కీలకంగా సమావేశమయ్యారు. గోదావరి -బనకచర్ల ప్రాజెక్టును కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ముఖ్యమంత్రుల సమావేశం ఎజెండాలో చేర్చిన నేపథ్యంలో ఈ భేటీలో చర్చించే అవకాశం ఉంది. అలాగే, తెలంగాణ సర్కార్ ఇప్పటికే బనకచర్ల ప్రాజెక్టును ఎజెండా నుంచి తొలగించాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. బీఆర్ఎస్ పార్టీ అయితే బనకచర్ల ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకిస్తూ, ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు అనుకూలంగా ఉందని విమర్శలు గుప్పించింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశంలో ఏపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ నేతలు ఇప్పటికే పలు మార్లు ఆరోపణలు చేశారు. ఇక, బనకచర్ల ప్రాజెక్టుపై మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ సిద్ధమవుతోన్నట్లు సమాచారం.

# స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి

చేయాలని కలెక్టర్లకు, జెడ్పీసీఈఓలకు, డిపిఓలకు పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. ఎన్నికలకు అవసరమయ్యే సామాగ్రిని రెడీ చేసుకోవాలని పేర్కొంది. ఇప్పటికే రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు ఖరారైనట్టు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా 31 జడ్పీపీ, 566 జడ్పీటీసీ, 5773 ఎంపీటీసీ, 566 ఎంపీపీ స్థానాలను డిక్లేర్ చేసింది. సెప్టెంబర్ 30 లోగా తెలంగాణలో స్థానిక ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలనీ ఇటీవల హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా ఏర్పాట్లు చేస్తోంది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించేందుకు ఆర్డినెన్స్ ను తయారు చేసి ఇప్పటికే గవర్నర్ వద్దకు పంపింది. గవర్నర్ సంతకం అనంతరం రాష్ట్రంలో స్థానిక ఎన్నికలకు తెరలేవనుంది తెలుస్తోంది.

# 25 వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు కావాలి

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 25 వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అయ్యేంత వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఆ 25 వేల పదవుల్లో సగం మన ఆడబిడ్డలకే అవకాశం దక్కుతుందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని కులాలకు సబ్ కోటా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్పంచ్‌లు, ఎంపీపీలుగా ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని ఎన్నో కులాలు బీసీలలో ఉన్నాయని తెలిపారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడం ఎంత ముఖ్యమో రాజకీయ అవకాశాలు దక్కని వారికి పదవులు దక్కేలా సబ్ కోటా ఇవ్వడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని అది కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని కవిత ఆరోపించారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ కేబినెట్ చేసిన సవరణ తీర్మానం గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. వెంటనే కేబినెట్ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసి బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్‌పై గెజిట్ విడుదల చేయాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు విజ్ఞప్తి చేశారు. ఒకవేళ ఆర్డినెన్స్ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం కేవియట్ వేయకుంటే ఎవరైనా కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లకు అడ్డుతగిలే ప్రమాదం ఉందన్నారు. ఆ అవకాశం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రిజర్వేషన్లను పెంచుతూ చట్ట సవరణ చేసే అధికారం కేంద్రం పరిధిలో ఉంటే ఉన్న రిజర్వేషన్లలో సబ్ కేటగరైజేషన్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదేనని తెలిపారు. రాజకీయ అవకాశాలు దక్కని కులాల నుంచి సర్పంచ్‌లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్లు కావాలంటే సబ్ కేటగరైజేషన్ ఒక్కటే మార్గమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవియెట్ వేయకుండా ఆర్డినెన్స్ ఇస్తే ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాడుతామని స్పష్టం చేశారు. దీనిపై న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడివంచారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థులు, వారి తల్లిదండ్రులను వేధిస్తోందని వెంటనే రూ.8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

# డిప్యూటీ సీఎం భట్టితో ఫ్రాన్స్ కాన్సులేట్ బృందం భేటీ

హైదరాబాద్, జులై 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో ఫ్రాన్స్ కాన్సులేట్ జనరల్ మార్క్ లేమి బృందం భేటీ అయ్యింది. ఈ సమావేశంలో పరిశ్రమల స్థాపనకు తెలంగాణ అనకూల రాష్ట్రం అని భట్టి విక్రమార్క బృందానికి సూచించారు. రాష్ట్రంలో పెట్టుబడి వనరులు, ఇతర అంశాలపై అధ్యయనం చేయాలని కోరారు. ఇదిలా ఉంటే తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పలు దేశాల ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు మరియు అధికారులు భేటీ అయ్యి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. ఈ నేపథ్యంలోనే పలు పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చాయి. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలతో పాటు రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందుతుంది. అంతే కాకుండా రాష్ట్రానికి సైతం ఆదాయం పెరుగుతుంది.

# హెచ్‌సీఏ కుంభకోణం కేసులో కీలక పరిణామం

మొదటి పేజీ తరువాయి

అనుమతినిచ్చింది. ఇప్పటికే చర్లపల్లి జైలులో ఉన్న నిందితులను జూలై 21 వరకు సీఐడీ కస్టడీలో ఉంచేందుకు అనుమతిచ్చిన కోర్టు, విచారణ దర్యాప్తు వేగవంతం కావాలని పేర్కొంది. ఇందులో హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌తో పాటు మరో నలుగురు ఉన్నారు. నిందితులను ఈరోజు ఉదయం చర్లపల్లి జైలు నుంచి తీసుకొని సీఐడీ విచారణ ప్రారంభించనుంది. హెచ్‌సీఏ నిధుల దుర్వినియోగం, అక్రమ లావాదేవీలపై విచారణ మరింత లోతుగా జరగనుంది. కోర్టు అనుమతితో సీఐడీ అధికారులు ఆర్థిక రికార్డులు, సాక్ష్యాలు సేకరించనున్నారు. మొత్తంగా, హెచ్‌సీఏలో జరిగిన అవకతవకలపై దర్యాప్తు మరింత ఊపందుకోనుండగా నిందితులపై మరిన్ని నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# హైకోర్టులో మంత్రి ఉత్తమ్ క్వాష్ పిటిషన్లపై విచారణ

## కౌంట్ పిటిషన్ దాఖలు చేయాలని నోటీసుల జారీ

## తదుపరి విచారణను ఈనెల 18కి వాయిదా



హైదరాబాద్, జులై 16 (తీన్మార్ న్యూస్): సాధారణ ఎన్నికల సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పై నేరెడుచెర్లతో పాటు మఠంపల్లి పోలీస్ స్టేషన్లలో ఆయనపై కేసులు నమోదైన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆ కేసులను వెంటనే కొట్టివేయాలని కోరుతూ ఇటీవలే ఆయన తెలంగాణ హైకోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం ఆ పిటిషన్లపై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. ఇరు పక్షాల వాదనలు విన్న ఆయన పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్ రావుకు కౌంట్ పిటిషన్ దాఖలు చేయాలని నోటీసుల జారీ చేశారు. అదేవిధంగా కేసు తదుపరి విచారణను ఈనెల 18కి వాయిదా వేస్తున్నట్లుగా జస్టిస్ కె.లక్ష్మణ్ తీర్పును వెలువరించారు.

# సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డపై చర్చకు రావాలి

హైదరాబాద్, జులై 16 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డికి మరో సంచలన సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డపై చర్చకు రావాలని ఛాలెంజ్ చేసారు. చర్చ మేడిగడ్డ మీదనే పెడదామని తెలిపారు. రేవంత్‌కు దమ్ము ఉంటే ఈ సవాల్‌ను స్వీకరించి, కాళేశ్వరం ప్రాజెక్టును కూలేశ్వరం అని విమర్శించిన నాగార్జునసాగర్ కట్టపై కాకుండా మేడిగడ్డ వద్ద చర్చకు రావాలని డిమాండ్ చేసారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జగదీశ్వర్ రెడ్డి ఇప్పటికే మేడిగడ్డ వద్దకు వెళ్లి సవాల్ విసిరితే రేవంత్ రెడ్డి చర్చ నుంచి పారిపోయారని అన్నారు. దిగజారుడు భాషలో మాట్లాడుతూ ప్రజలను ఏం పీక్కుంటారో పీక్కోండి అని రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. రాజ్యాంగ రచయిత అంబేద్కర్ రేవంత్ లాంటి దొంగలు, లంగలు పదవుల్లోకి వస్తారని ఊహించలేదని, లేకుంటే రీకాల్ వ్యవస్థను ప్రవేశపెట్టేవారని విమర్శించారు. రాజకీయాల్లో తిట్లు వాడడం తమకు ఇష్టం లేకపోయినా, రేవంత్ భాషకు సమాధానంగా కుక్క కాటుకు చెప్పు దెబ్బ అన్నట్లు తిరిగి తిట్టక తప్పడం లేదని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు రేవంత్‌కు తగిన బుద్ధి చెప్తారని కేటీఆర్ హెచ్చరించారు. కాగా ఇదివరకే రైతు సంక్షేమంపై ఎవరు ఏం చేశారో తేల్చుకుందాం రమ్మని కేటీఆర్ రేవంత్ రెడ్డిని ప్రెస్ క్లబ్ కి రమ్మని సవాల్ విసిరిన సంగతి తెలిసిందే.

# నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు

## సమాజాభివృద్ధికి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి







పరకాల, జూలై 16 (తీన్మార్ న్యూస్): నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా ఎదిగి సమాజాభివృద్ధికి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని సెయింట్ తెరిసా పాఠశాలలో నిర్వహించిన విద్యార్థి నాయకుల నియామక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడం వల్ల భవిష్యత్తులో వ్యక్తిగత మరియు వృత్తిపరమైన జీవితంలో ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు అని అన్నారు. విద్యార్థి నాయకులు పాఠశాల నియమాలు విలువలు పాటిస్తూ తమ బాధ్యతలు నిర్వహించాలన్నారు. నాయకత్వం కేవలం రాజకీయ రంగానికే పరిమితం కాదని,అన్ని రంగాల్లో నాయకత్వ లక్షణం వ్యక్తి ఎదుగుదలకు దోహద పడుతుందన్నారు. విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని, తల్లిదండ్రుల యొక్క కలలను సహకారం చేయాలన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు ఉన్నప్పుడే వారు భవిష్యత్తులో అన్ని ఒడిదొడుకులను ఎదుర్కొని ధైర్యంగా నిలబడగలరన్నారు.

# టీబీని నిర్మూలించడలో ప్రైవేటు వైద్యుల సహకారం అవసరం

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూలై 16 (తీన్మార్ న్యూస్): జిల్లాలో టీబీని వ్యాధిని నిర్మూలించడలో ప్రైవేటు వైద్యుల సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధ్వర్యంలో జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులు, సింగరేణి వైద్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టిబిని నిర్మూలించడంలో ప్రైవేటు వైద్యుల పాత్ర ఎంతో అవసరమని అన్నారు. జిల్లాలో టీబీ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థతోపాటు ప్రైవేట్ వైద్యుల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. జిల్లాలో 95 వేల మందికి టిబి పరీక్షలు చేయడం లక్ష్యం కాగా ఇప్పటి వరకు 1695 మందికి పరీక్షలు నిర్బహించారని తెలిపారు. జూన్ 9 జిల్లాలో ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని 100 రోజుల్లో 95 వేల మందికి టిబి పరీక్షలు చేయాల్సి ఉన్నదని, ఐదు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్స్ రే కేంద్రాలున్నాయని, వీటి వల్ల నిర్ణీత వ్యవధిలో పరీక్షలు పూర్తి చేయలేకపోతున్నామని కాబట్టి ప్రయివేటు వైద్యులు, ఎక్స్ రే కేంద్రాల నిర్వాహకులు సహకారం అందించాలని సూచించారు. టీబీ వ్యాధి గ్రస్థులను త్వరితగతిన గుర్తించి వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. టీబీ నిర్ధారణలో ఎక్స్ రే, నాట్ పరీక్షలు చేయాల్సి ఉందని తెలిపారు. అలాగే గుర్తించిన కేసులను డిజిటల్ నిక్షేపణ యాప్ (%చీ×ఖూనాూ%)లో నమోదు చేయాలని, వ్యాధి గ్రస్థులకు పోషకాహారం అందించే లక్ష్యంతో నిక్షయ పోషణ యోజనకు మద్దతు ఇవ్వాలని వైద్యులను కోరారు. ప్రయివేట్ ఆసుపత్రుల్లో చికెన్ గున్యా, మలేరియా, టైఫాయిడ్ సోకిన వ్యక్తులను గుర్తించిన వారి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రుల సమాచారం మేరకు రోగి నివసించే ప్రాంతాలలో పారిశుధ్య పనులు చేపట్టి, మెడికల్ క్యాంపులు నిర్వహించి వ్యాధి వ్యాప్తి నివారణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డా నవీన్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా వెంకటేశ్వర్లు, ఇంఛార్జి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా శ్రీదేవి, డా ఉమారాణి, ఐఎంఏ ప్రెసిడెంట్ డా కిరణ్ కుమార్, సింగరేణి సూపరింటెండెంట్ డా గోపి, రెడ్ క్రాస్ చైర్మన్ శ్రీనివాస్, డెమో శ్రీదేవి, ఎక్స్ రే యూనిట్లు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని రైతులు ఆయిల్ ఫాం సాగుకు ముందుకు రావాలి

## రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా, జూలై 16 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని రైతులు ఆయిల్ ఫాం సాగుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కోరారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆయిల్ పామ్ సాగుపై వ్యవసాయ, ఉద్యాన శాఖలతో సంయుక్త సమావేశం

నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు రైతులకు లాభదాయకమని వ్యవసాయ ఉద్యాన శాఖలు సంయుక్త కృషి తో 2025-26 సాగు లక్ష్యాలను పూర్తి చేయాలనీ తెలిపారు. అలాగే మండల వ్యవసాయ అధికారి వారిగా సాగు లక్ష్యాలను నిర్దేశించి, పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. పంట మార్పిడి ద్వారా ఆయిల్ పామ్ పంట సాగు పై రైతులకు అవగాహన కల్పించాలని, క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖ అవగాహన సదస్సులు, ప్రచారం నిర్వహించాలని సూచించారు. పామ్ ఆయిల్ పంట సాగు ద్వారా రైతులకు అనేక లాభాలు చేకూరుతాయని, ప్రభుత్వం కల్పించిన సబ్సిడీ, రాయితీల వివరాలను తెలియపరచాలన్నారు. జిల్లాలో మండలాల వారిగా %ూజుూ% క్లస్టర్ వారిగా 5 ఎకరాలు పైబడిన రైతుల వివరాలను, బోరు సౌకర్యం కలిగిన రైతులను గుర్తించి ప్రతి ఒక్కరిని ఆయిల్ పామ్ సాగు చేసేలా ప్రోత్సహించాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో మొత్తం 5000 ఎకరాల ఆయిల్ పామ్ సాగు చేయాలని, నిర్దేశించిన టార్గెట్లను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి సంజీవ రావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, వ్యవసాయ ఉద్యాన అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ స్ఫూర్తితో మహిళలు ఎదగాలి

## శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి






హనుమకొండ, జూలై 16 (తీన్మార్ న్యూస్): స్వర్గీయ ఇందిరా గాంధీ గారి స్ఫూర్తితో మహిళలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా కృషి చేస్తుంది అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ హంటర్ రోడ్ లోని డి కన్వెన్షన్ హాల్ లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అధినేత్రి మహిళా నాయకత్వ కార్యక్రమ శిబిర కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం యూత్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది అని అన్నారు. దేశ జనాభాలో సగం మంది మహిళలు ఉన్నారని, మహిళలను వ్యాపార, రాజకీయ రంగంలో మహిళలు వెనుకబడి ఉన్నారని అన్నారు. మహిళలను అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోవాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.నాడు ఇందిరా గాంధీ మహిళా శక్తి అంటే ఏమిటో చూపించారని, మహిళలకు అవకాశం వస్తే ఏ విధంగా ముందుకు వెళ్లగలరో ఇందిరాగాంధీని స్ఫూర్తి తీసుకోవాలన్నారు. సోనియమ్మ ఆశీర్వాదం, రాహుల్ గాంధీ గారి సూచనలతో మహిళలకు కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళు ంది అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మహిళా రిజర్వేషన్లు ప్రోత్సాహం అందించిందని, కులగనన చేసి మహిళలకు భాగస్వామ్యం కల్పించేందుకు కృషి, స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించేలా కృషి చేస్తున్నామన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి మహిళ నాయకురాలిగా ఎదగాలన్నారు. ప్రతి ఇంటికి స్వయం ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో డైరీ, స్కిల్ డెవలప్మెంట్ ను పరకాల నియోజకవర్గంలో ఏర్పాటు చేయబోతున్నామన్నారు. మహిళలు అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ ఇప్పిస్తున్నామని, ఇందిరమ్మ ప్రభుత్వంలో మహిళలను ఆర్థికంగా ఎదిగేలా కృషి చేస్తున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు అన్యాయం చేసిన, కాంగ్రెస్ ప్రభుత్వంలో పావుల వడ్డీ, అభయ హస్తం రుణాలు ఇస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను ఆర్థికంగా ఎదిగేలా కృషి చేస్తున్నారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లు, సోలార్ పవర్ ప్లాంట్స్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.

# నానో యూరియాతో సత్ఫలితాలు

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్




ములుగు జిల్లా, జూలై 16 (తీన్మార్ న్యూస్): వ్యవసాయ రంగంలో నానో యూరియాతో సత్ర్ఫలితాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. బుదవారం మల్లంపల్లి మండలం రామచంద్రపురం గ్రామంలోని స్నేహ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ కేంద్రంలో వ్యవసాయ శాఖ, ఇఫ్కో సంయుక్త ఆధ్వర్యంలో నానో యూరియా ప్లస్, నానో డీఏపీ పై ( డ్రోన్ తో పిచికారి చేసే )అవగాహన సదస్సులో

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో డ్రోన్ ద్వారా నానో యూరియా ద్వారా పొలాల్లో వేస్తున్న తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నానో యూరియా విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నదని అన్నారు. రైతు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని నానో సాంకేతికత పరిజ్ఞానంతో మొట్టమొదటిసారిగా యూరియాను ద్రవ రూపంలో తీసుకువచ్చిన ఘనత ఓ భారతీయుడిని ఇది దేశానికే గర్వకారణం అన్నారు. సత్వర ప్రయోజనం అందించే నానో యూరియా గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నానో యూరియా వాడకం పై రైతులకు అవగాహన కల్పించుటకు వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలతో సమావేశాలు నిర్వహించాలన్నారు. నానో యూరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. రైతు శిక్షణ కార్యక్రమాలు ప్రదర్శన నిర్వహించి నానో యురియాను ఎలా ఉపయోగించాలి రైతులకు ప్రత్యక్షంగా చూపించాలన్నారు. నానో యూరియా వాడకం వల్ల అధిక దిగుబడి, ఖర్చు తగ్గడం, భూసార పరిరక్షణ, పర్యావరణహితం కలుగుతుందన్నారు. లాభదాయకమైన ఆయిల్ పామ్ పంట సాగుకు రైతులు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. పంట సాగుకు ముందుకువచ్చే రైతులకు ప్రభుత్వ సబ్సిడీలతో పాటు, ఇతర అన్ని విధాల తోడ్పాటును అందిస్తామని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వి.సురేష్ కుమార్, ఇఫ్కో డిఎం విశాల్ షిండే, స్నేహ ఎఫ్ పి ఓ సి ఈ ఓ చాంద్ పాషా, ఎఫ్ పి ఓ డైరెక్టర్లు అశోక్, పోరికా ప్రమేలా, కవిత, ఎం పి డి ఓ హనుమంత్ రావు, టిజివిబి బ్యాంక్ మేనేజర్, మండల వ్యవసాయ అధికారులు నల్లెల్లా శ్రీధర్, పరమేశ్వర్, ఏ ఈ ఓ రామ్‌చంద్రాపూర్ కావ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా రైతు సోదరులకు వ్యవసాయ శాఖ వారి విజ్ఞప్తి

## యూరియా అందుబాటులో లేదనేది వదంతులే




ములుగు జిల్లా, జూలై 16 (తీన్మార్ న్యూస్): కొంతమంది ములుగు జిల్లాలో యూరియా అందుబాటులో లేదని వాట్సప్ గ్రూపులలో వదంతులు క్రియేట్ చేస్తున్నారని, అటువంటిది ఏమి లేదని, ప్రస్తుతం ములుగు జిల్లాలో 4,000 మెట్రిక్ టన్ల యూరియా అందుబాటులో ఉన్నదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్ మంగళవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. యూరియా కావాల్సినటువంటి రైతు సోదరులు మీ సమీప పిఎసిఎస్ సెంటర్ కి, లేదా ఆగ్రోస్ సెంటర్ గాని వెళ్లి యూరియా కొనుగోలు చేయవలసిందిగా ఆయన ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# విజ్ఞానవంతమైన సమాజానికి గ్రంథాలయాలు దోహదపడతాయి



మహబూబాబాద్ జిల్లా, జూలై 16 (తీన్మార్ న్యూస్): బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని (ఎన్ ఐ సి) మీటింగ్ హాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విజ్ఞానవంతమైన సమాజానికి గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయని, గ్రంథాలయాల అభివృద్ధి, గ్రంథాలయ పన్ను పై ఆధారపడి ఉంది కాబట్టి, జిల్లాలోని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు వసూలు చేసినటువంటి గ్రంథాలయ పన్ను ఎప్పటికప్పుడు, జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించి, జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి దోహదపడాలని అధికారులతో అన్నారు. జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధి కోసం అధికారుల సహకారంతో పాటు, ప్రజల భాగస్వామ్యం మహా దాతల, దాతృత్వం, ఔదార్యం ఎంతైనా అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాల అభివృద్ధి కోసం సహకరించి, విజ్ఞాన వంతమైన, సమాజం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి తూర్పాటి శ్రీలత, మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ టి. రాజేశ్వర్ ,మరిపెడ మున్సిపల్ కమిషనర్ విజయ్ ఆనంద్, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్ నిరంజన్, తొర్రూరు మున్సిపల్ కమిషనర్. వి, శ్యాంసుందర్, జిల్లా ఆడిట్ అధికారి మాన్వి జగన్, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ లావణ్య, సీనియర్ ఆడిటర్ సంపత్, కే దేవేందర్, రుద్రారపు వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సంవత్సరానికి 20 రూ. ప్రీమియంతో 2లక్షల ప్రమాద భీమా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలై 16 (తీన్మార్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామ నివాసులైన బానోతు జైత్రం మరియు కునుషోత హత్తి రామ్ లు ఇటీవల మరణించారు. వారి నామినీలకు ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన (PMJJBY) పథకం క్రింద రెండు లక్షల రూపాయిల చెక్కులను భద్రాద్రి కొత్తగూడెం ఎల్.డి. ఎం . రామిరెడ్డి మరియు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ పృథ్వీరాజు , అశోక్ చక్రవర్తి అందించారు. ఈ సందర్భంగా ఎల్. డి. ఎం. మాట్లాడుతూ PMJJBY మరియు PMSBY పథకాలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అద్భుతమైన పథకాలనీ, కేవలం సంవత్సరానికి 436 రూపాయిలతో జీవిత బీమా మరియు 20 రూపాయిలతో ప్రమాద భీమా పొందవచ్చని తెలిపారు. అన్ని బ్యాంక్ శాఖలు మరియు పోస్ట్ ఆఫీసుల ద్వారా ఈ పథకం పొందవచ్చని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గారి ఆదేశాల ప్రకారం ప్రతి గ్రామపంచాయతీ లో అవగాహన మరియు ఇన్సూరెన్స్ నమోదు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జిల్లాలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికి ఇన్సూరెన్స్ చేయించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో విడ్స్ స్వచంద సంస్థ సీసీ నాగరాజు, కౌన్సిలర్స్ నవీన్, పవన్ కుమార్, కళ్యాణి, సెర్ఫ్ సిసి శిరీష, బ్యాంక్ మిత్ర చందులాల్, వివో ఏ లీలా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సి. యస్.పి. జిల్లా కోఆర్డినేటర్ కిషోర్ మరియు సి. యస్. పి లు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పిన్ కోడ్ మార్పు సంబంధించి ప్రజలకు విజ్ఞప్తి

మహబూబాబాద్ జిల్లా, జూలై 16 (తీన్మార్ న్యూస్): మహబూబాబాద్ పట్టణంలోని కొత్త బజారు ప్రాంత ప్రజలకు తెలియజేయునది ఏమనగా, ఇప్పటి వరకు వారు ఉపయోగిస్తున్న 50610 1 పిన్ కోడ్ బదులుగా, ఇప్పటి నుండి 506102 పిన్ కోడ్ ఉపయోగించాల్సిందిగా మహబూబాబాద్ సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ నయీముద్దిన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల వచ్చిన సాంకేతిక మార్పుల వల్ల ఉత్తరాల డెలివరీ జాప్యం తగ్గించుటకు పిన్ కోడ్ మార్పు అవసరం ఉందని, ముఖ్యంగా మహబూబాబాద్ కొత్త బజారు ప్రజలు, వ్యాపారస్తులు, ప్రభుత్వ కార్యాలయాలు, ఉద్యోగులు మరియు అన్ని వర్గాల ప్రజలు దీనిని గమనించి 506102 పిన్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మ గౌరవంతో జీవించాలి

## వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు



వరంగల్ జిల్లా, జులై 16 (తీన్మార్ న్యూస్): మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మ గౌరవంతో జీవించాలని, వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు అన్నారు. బుధవారం హన్మకొండలోని అంబేద్కర్ భవన్ లో ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబురాలు నిర్వహించి వర్షన్నపేట నియోజకవర్గ పరిధిలోని వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు, హసన్ పర్తి మండలాల పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సెర్ఫ్ ఆధ్వర్యంలో వడ్డీలేని రుణాలు, బ్యాంక్ లింకేజీ, ప్రమాదభీమా, రుణభీమా, మహిళా సంఘాల ద్వారా నడుపుతున్న ఆర్టీసి బస్సుకు అద్దె చెల్లింపులు, నూతన రేషన్ కార్డుల అందజేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే కె ఆర్ నాగరాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ విద్యుత్ కేం ద్రాలు, ఆర్టీసి బస్సులు ఇస్తున్నామని తెలిపారు. సోలార్ విద్యుత్ను రెడ్ కో సంస్థ ద్వారా తిరిగి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. మహిళా సంఘా ల ద్వారా ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వ ఉద్దేశ్యం, లక్ష్యంగా మహిళల ఆర్థికాభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. మహిళ సంఘాలకు రూ.10 లక్షల రూపాయలు ప్రమాద భీమా, రుణ భీమా రూ.22 లక్షలు, బ్యాంకు లింకేజీ రూ. 40.కోట్ల 45 లక్షలు, వడ్డీ లేని రుణాలు రూ.7 కోట్ల 76 లక్షలు పంపిణీ చేసినట్లు తెలిపారు.

నియోజకవర్గంలో మొత్తం 3532 మహిళా సంఘాలలో 39,212 మంది సభ్యులున్నారని తెలిపారు. మహిళలు తలుచుకుంటే చేయలేనిది ఏమీ ఉండదని ఇంట్లో వంట నుండి పిల్లల విద్యాభ్యాసం వరకు అన్నింటిలోనూ మహిళలు ముందుంటారని తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం మహిళలకు పైసా కూడా వడ్డీలేని రుణాలు ఇవ్వలేదని గుర్తు చేశారు. అవసరాన్ని బట్టి రుణాలు, వనరులు సమకూర్చి మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసి వ్యావార వేత్తలుగా తయారు చేయన్నున్నట్లు తెలిపారు. మీ శక్తి, యుక్తికి వాణిజ్య, వ్యా వార, ఉ పాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం గొప్ప ఆలోచనలతో ముందుకు పోతున్నట్లు తెలిపారు. మ హిళా సంఘాల ద్వారా 3 కోట్ల రూపాయలతో సోలార్ విద్యుత్ ప్లాంట్స్ హసన్ పర్తిలో ఏర్పాటు చేస్తున్నామని, తద్వారా

ప్రభుత్వానికి విద్యుత్ విక్రయించి సంఘాల సభ్యులకు ఆదాయం సమకూర్చేల చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. హసన్ పర్తి, పర్వతగిరి, వర్షన్నపేట లోని 3 మహిళా సమాఖ్యలకు కోటి 18 లక్షల వ్యయంతో 3 ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేయించి మహిళలచే ఆర్టీసీ కు అద్దెకు ఇవ్వనున్నట్లు తెలిపారు. డిఆర్డీవో ఆధ్వర్యంలో 16 కేంద్రాల ద్వారా165 మందికి మహిళలకు కట్టుమిషన్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహోళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులకు ప్రభుత్వమే మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేస్తుస్తున్నామని, రెండు వందల లోపు ఉచిత విద్యుత్తు, రూ. ఐదు వందలకు గ్యాస్, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు రుణమాపీ, 9 రోజులలో 9వేల కోట్లు రైతు భరోసా, రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్నబియ్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 1010 నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు 3850 మందిని అదనంగా రేషన్ కార్డులలో పేర్లు నమోదు చేసి మొత్తం 4860 నూతన రేషన్ కార్డులు సభా వేదిక ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని దరఖాస్తు చేసుకున్న అర్హత గల ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని అన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేసి నాకంటూ సొంత ఇల్లు ఉండాలి అనేది కల గానే మిగలకుండా ఇందిరమ్మ ఇండ్లను విడతల వారిగా మంజూరు చేస్తూ నిరుపేదల కలలను నిజం చేసిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. మహిళలు రానున్న రాజకీయాల్లో మహిళలకే ప్రాధాన్యం ఇచ్చుటకు ముఖ్యమంత్రి కంకణబద్ధులై ఉన్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి విశేష కృష్టి చేస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మహిళా సంఘాల ద్వారా ఇందిరా మహిళా క్యాంటీన్లు, వడ్డీలేని రుణాలు, దాన్యం కొనుగోలు కేంద్రాలు, యూనిఫామ్స్ కుట్టు పనులతో పాటు త్వరలో వర్ధన్నపేట మండలం లోని కాట్రియాల మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. మహిళా సాధికారితకు టీం వర్క్ పని చేయాలనికలెక్టర్ పిలుపునిచ్చారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ల ద్వారా కిషోర్ బాలికల పథకం కొనుగోలు కేంద్రాలు ఇంద్ర మహిళా శక్తి క్యాంటీన్, సోలార్ ప్యానల్స్, పెట్రోల్ బంక్ ల వంటి పథకాలు మహిళలకే ప్రాధాన్యత ఇస్తున్నామని, ఈ అవకాశాన్ని మహిళా సంఘాల గ్రూప్ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గత సంవత్సరం మహిళ శిశు అభివృద్ధి శాఖ, డి ఆర్ డి ఓ ఆధ్వర్యంలో యూనిసెఫ్ %చీ+ూ% ఆధ్వర్యంలో స్నేహ (సొసైటీ ఫర్ న్యూట్రిషన్ ఎడ్యుకేషన్ అండ్ హెల్త్ యాక్షన్) కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుతం మధ్యాహ్నం బోజన పథకంలో ఉపయోగించే పప్పులు కూరగాయలు తదితర గ్రాసరీస్ లను మహిళా సంఘాల ద్వారా సేకరించుటకు ఒక వినూత్న ప్రయత్నాన్ని చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్త్రీ నిధి ద్వారా మరణించిన వారి కుటుంబాలకు భీమా క్రింద 27 మందికి 32 లక్షలు, 2497 ఎస్ హెచ్ జి లకు 7.76 కోట్ల రూపాయల వడ్డీలేని రుణం, 609

ఎస్ హెచ్ జి లకు రూ 40.47 కోట్ల బ్యాంక్ లింకేజీ చెక్కులను, నూతన రేషన్ కార్డులను ఎమ్మెల్యే, కలెక్టర్ లు లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా పర్వతగిరిలో రూ 4 కొట్ల 76 లక్షల విలువగల రెండు వ్యవసాయ గోడౌన్ల ను మండల మహిళ సంఘానికి, ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ మహిళ రైతులకు కేటాయించిన మంజూరు పత్రం అందించారు. అనంతరం స్వయం సహాయక సంఘాలచే ప్రదర్శించిన ఉత్పత్తులను కలెక్టర్, ఎమ్మెల్యే లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, సెర్ప్ డైరెక్టర్ నవీన్, జెడ్పి సీఈఓ రామిరెడ్డి,

డిఆర్డీవోలు కౌసల్యాదేవి, మెనూ శ్రీను, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి తహశీల్దార్లు, ఎంపీడీవోలు, నాలుగు మండలాల సింగిల్ విండో ఛైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

## పిల్లల అవసరాలకు తగ్గట్టు వసతులు ఉండాలి

## దివ్యాంగులకు అండగా భవిత కేంద్రాలు

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా, జూలై 16 (తీన్మార్ న్యూస్): సమాజంలో మనోట్కస్థైర్యంతో ముందుకెళ్లాలనే యోచనతో దివ్యాంగులకు భవితకేంద్రాలు శిక్షణనందిస్తున్నాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. బుధవారం స్టేషన్ ఘనపూర్ లోని జడ్పీ హై స్కూల్ ప్రాంగణంలో ఉన్న భవిత కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భవిత కేంద్రంలో ఉన్న వసతులను పరిశీలించి పిల్లల సామర్థ్యలను కలెక్టర్ తెలుసుకున్నారు. టాయిలెట్ నిర్మాణాన్ని పరిశీలించి కొన్ని మార్పులు చేయాలని ఆర్ అండ్ బి డి.ఈ సతీష్ కి కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని భవిత కేంద్రాలలో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు నిధులను మంజూరు చేశామన్నారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లల జీవితాలను మెరుగుపరచడంలో భవిత కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని దివ్యాంగ పిల్లలు సమాజంలో మరింత చురుగ్గా పాల్గొనేలా, స్వతంత్రంగా జీవించేలా దోహదపడతాయన్నారు. అన్ని భవిత కేంద్రాల్లో విద్యార్థుల నమోదును పెంచాలని ఎంఈఓ లకు ఆదేశాలు ఇచ్చామన్నారు. పిల్లలకు కొత్త ఆట వస్తువులను అలాగే కృత్యాధారిత అభ్యసన పుస్తకాలను మార్చ్ లో పంపిణీ చేశామన్నారు. త్వరలో డిజిటలైజేషన్ కి కూడా ప్లాన్ చేస్తున్నట్టుగా తెలిపారు. సాధారణ విద్యార్థులతో పాటు భవిత కేంద్రాలలో ఉండే పిల్లల విద్యకు కూడా అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అన్ని భవిత కేంద్రాలలో పిల్లల విద్య కి తగ్గట్టు అలాగే వారికి నచ్చే విధంగా ఆకర్షణీయంగా ఉండేలా పెయింటింగ్ లు వేపిస్తున్నామన్నారు. దివ్యాంగులకు ఇబ్బంది లేకుండా టాయిలెట్స్ నిర్మాణాలు ఉండాలన్నారు. భవిత కేంద్రాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి కావాలన్నారు.

ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్,ఎంపీడీవో, జడ్పీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, భవిత కేంద్ర టీచర్ తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు స్వయం ఉపాధి పథకాలు



**పెద్దపల్లి, జూలై 16:** మహిళలకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు చేపట్టామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉండేలా కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. పెద్దపల్లిలో ఏర్పాటు-చేసిన ఇందిరాశక్తి సంబరాల సభకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, ఎమ్మెల్యే విజయరమణరావుతో కలిసి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పెద్దపల్లి జిల్లాలో మహిళా సంఘాల నుంచి 9 బస్సులను ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. గతంలో కొందరు పెద్దమనుషుల నుంచే ఆర్టీసీ బస్సులు అద్దెకు తీసుకునేవారు. విద్యార్థుల యూనిఫాంలు కుట్టే పనులను మహిళా సంఘాలకే అప్పగించాం. సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు-, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే అవకాశం కూడా మహిళలకే ఇచ్చాం. పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటు- చేస్తాం. మాజీ సీఎం కేసీఆర్ ఆంధ్ర ప్రాంతానికి నీళ్లు ఇవ్వడం గురించి మాత్రమే ఆలోచించారు. రాష్ట్ర జలహక్కుల విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ మేం రాజీపడేది లేదని శ్రీధర్‌బాబు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఆడబిడ్డలు ఆశీర్వదిస్తేనే ఇల్లు అయినా, ప్రభుత్వం అయినా చల్లగా ఉంటు-ందన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. ఏ వ్యాపారమైన మహిళలకే ఇవ్వాలని మంత్రి సీతక్క చెప్పారు. ఇల్లు ఇచ్చినా, రేషన్ కార్డు ఇచ్చినా మహిళల పేరు మీదే ఇవ్వాలంటు-న్నారు. రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో ఒకేసారి రూ.21వేల కోట్లు- వేశాం. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లు వేశాం. తక్కువ ఇబ్బందులు, ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను రైతులు ఎంచుకోవాలని సూచించారు. బీజేపీపై మంత్రి సీతక్క హాట్ కామెంట్స్ చేశారు. తాము బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తీసుకొస్తుంటే బీజేపీ జీర్ణించుకోలేకపోతోందన్నారు. బీసీల రిజర్వేషన్లకు బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకమే అని ఫైర్ అయ్యారు. బీసీల సాధికారత కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బీసీలకు రిజర్వేషన్లు రావాలన్నారు మంత్రి సీతక్క. ఈ సందర్భంగా తన శాఖ పరిధిలోని అంశాలపై, ఇతర ప్రభుత్వ పథకాలపై మాట్లాడారు. బడి పిల్లల యూనిఫార్మ్ ల ద్వారా మహిళ సంఘాలకు 30 కోట్లు- ఆదాయం వచ్చిందని తెలిపారు సీతక్క. తమ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లను కూడా చేస్తోందన్నారు. అంబానీ లాంటి కోటీశ్వర్లు నడిపే సోలార్ ప్లాంట్లు- కూడా మహిళ సంఘాలకు ఇస్తున్నామని వివరించారు.

# ఆయిల్ పామ్ పంట సాగుతో అధిక లాభాలు

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

## పంట మొదటి కోత ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్



హనుమకొండ జిల్లా, జూలై 16 (తీన్మార్ న్యూస్): ఆయిల్ పామ్ పంట సాగుతో అధిక లాభాలు ఉన్నాయని, రైతులు ఈ పంటను సాగు చేసేందుకు ముందుకు రావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. బుధవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలం గుండ్ల సాగర్ గ్రామంలో 12 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న మంద సారంగపాణి అనే రైతు తన పంట క్షేత్రంలో ఆయిల్ పామ్ గెలల మొదటి కోత కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, అధికారులు, స్థానిక రైతుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటకు ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని పేర్కొన్నారు. మిగతా పంటల కంటే ఆయిల్ పామ్ పంటకు రైతులకు మంచి గిట్టుబాటు అయ్యే ఆదాయం లభిస్తుందన్నారు. వరి, ఇతర పంటలకు ప్రత్యామ్నాయంగా తక్కువ ఖర్చుతో ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తూ అధిక ఆదాయాన్ని పొందవచ్చు అని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహకాలు ఉన్నాయని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ పంట సాగుతో స్థిరమైన ఆదాయం రైతులకు లభిస్తుందన్నారు. అకాల వర్షాలు వడగండ్లు, కోతుల బెడద,పందుల బెడద ఈ పంటపై ప్రభావం చూపదని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు చేస్తున్న రైతులను ఆదర్శంగా తీసుకొని మిగతా రైతులు ఆ పంట సాగు దిశగా ముందుకు సాగాలన్నారు. వరి సాగులో నీటి వినియోగం ఎక్కువ అని, అదే ఆయిల్ పామ్ పంట సాగులో నీటి వాడకం తక్కువగా ఉంటుందన్నారు. అధిక విస్తీర్ణంలోఆయిల్ పామ్ పంటను సాగు చేసిన రైతు మంద సారంగపాణిని కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ గెలల కోత కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కొబ్బరికాయను కొట్టి ప్రారంభించారు. పంట కోతను పరిశీలించారు. ఆయిల్ పామ్ పంటను సాగుచేసిన రైతు మంద సారంగపాణి కి కలెక్టర్ చేతుల మీదుగా చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల ఉద్యాన శాఖ అధికారులు అనసూయ, శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, హనుమకొండ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి సుస్మిత, కే ఎన్ బయోసైన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ జిల్లా మేనేజర్ రంజిత్ కుమార్, తహసిల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, వ్యవసాయ అధికారులు, వేలేరు, ధర్మసాగర్ భీమదేవరపల్లి, హసన్ పర్తి, ఐనవోలు, కాజీపేట, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాలకు చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

# 4వ బెటాలియన్ లో డిఐజి వార్షిక తనిఖీలు





మామునూర్, జూలై 16 (తీన్మార్ న్యూస్): మామునూర్ 4వ బెటాలియన్ లో TGSP, బెటాలియన్ డీఐజీ సి. సన్నీ వార్షిక తనిఖీలు నిర్వహించారు. మొదటగా బెటాలియన్ కమాండెంట్ శ్రీ బి. రామ్ ప్రకాష్ పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానం పలికారు. అనంతరం డిఐజి గౌరవ వందనం స్వీకరించి బెటాలియన్ వార్షిక తనిఖీలో భాగంగా మోటార్ ట్రాన్స్ పోర్ట్, బెటాలియన్ వెల్ఫేర్,హెడ్ క్వార్టర్, యూనిట్ హాస్పిటల్,పెట్రోల్ బంక్, QM ఆఫీసులను తనిఖీ చేసి వాటి నిర్వహణ సక్రమంగా ఉందని తెలియజేయడం జరిగింది. బెటాలియన్ కార్యనిర్వాహన సక్రమంగా ఉండడంపై కమాండెంట్ ను అభినందించారు. ఈ సందర్భంగా డిఐజి బెటాలియన్ సిబ్బంది యొక్క యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించకూడదని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు కృష్ణ ప్రసాద్, శ్రీనివాస్ రావు, వీరన్న మరియు ఆర్ఐలు,ఆర్ఎస్ఐలు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

# యాక్షన్ ప్లాన్ లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం



జనగామ జిల్లా, జూలై 16 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా 30 వార్డులో బుధవారం స్థానిక సంస్థ ల అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జనగామ మున్సిపాలిటీ పట్టణ పరిధిలో నివాసయోగ్యమైన స్థిరమైన, పర్యావరణ అనుకూలత నగరంగా అభివృద్ధి చేయడం గూర్చి వందరోజుల ప్రణాళిక కార్యచరణలో భాగంగా ఒకటో వార్డులో గురుకుల పాఠశాల నందు 200 మొక్కలు నాటి పర్యావరణ అనుకూలత కై కార్యక్రమం మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పిల్లలకు పర్యావరణ పట్ల అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ,గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబుకు తలొగ్గుతున్న కేంద్రం!

దొడ్డిదారిన దోపిడీ చేయాలి. ఏదో రకంగా డబ్బులు వెనకేసుకోవడం రాజకీయ నాయకులకు అలవాటుగా మారింది. ముఖ్యంగా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల పాలకులు అడ్డగోలు దోపిడీకి పాల్పడుతున్నా.. కేంద్రం చోద్యం చూస్తోంది. ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబుకు ఇప్పుడు బిజెపి వంతపాడుతోంది. ఆయన తానా అంటే.. కేంద్రం తందానా అంటోంది. కారణం.. బాబు ఎంపిల మద్దతుతో ఎన్డిఎ ప్రభుత్వం కొనసాగడమే. చాపకింద నీరులా చంద్రబాబు కూడా తనకు అనుకూలంగా ఉన్న పనులను మెల్లగా కానిచ్చేస్తున్నారు. మోడీ, అమిత్ షా కూడా బాబు పురమాయిస్తున్న పనులకు తలూపుతున్నారు. విశాఖ ఉక్కుకు నిధులు కేటాయించారు. పోలవరంకు నిధులు ఇచ్చారు. అమరావతికి నిధులు మంజూరు చేశారు. విశాఖలో యోగా డేను పెట్టి ప్రధానిని రప్పించారు. కేంద్రమంత్రులు ఎపికి వచ్చి వాలుతున్నారు. బాబుతో సంప్రదింపులు చేస్తున్నారు. అశోకగజపతిని గవర్నర్‌ను చేశారు. ఇందులో కొన్ని రాష్ట్ర ప్రయోజనాలకు ఉద్దేశించినవే. పోలవరం ఇంకా పూర్తికాకముందే పోలవరం-బనకచర్ల లింకు ప్రాజెక్టుపై చంద్రబాబు హడావిడి చేస్తుండడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. నీటి సమస్యలపై ఏనాడూ చర్చలకు పిలవని కేంద్రం చంద్రబాబు చెప్పగానే బనకచర్లపై మాట్లాడుకుందాం రా.. అంటూ తెలంగాణ సిఎంకు కూడా కబురు పెట్టారు. అసలు నీటి సమస్యలు పక్కకు పోయాయి. కొత్తగా బనకచర్లపై కేంద్రం కూడా గంగిరెద్దులా తలూపుతోంది. అసలు ఈ ప్రాజెక్టు సాధ్యమా కాదా అన్న కోణంలో ఎవ్వరూ ఆలోచించడం లేదు. ఆలోచిస్తే ఎక్కడ తమ పీఠాలు కదులుతాయో అని బిజెపి నేతలు భయంతో ఉన్నారు. తెలంగాణ ప్రాజెక్టులపై మాత్రం మాట్లాడడం లేదు. కాళేశ్వరం అక్రమాలపై మాట్లాడిన వారు చర్యలు తీసుకోవడం లేదు. అసలు చంద్రబాబు చేస్తున్న హడావిడి అంతా చూస్తుంటే బనకచర్ల మరో కాళేశ్వరంగా మారడం ఖాయమని చెప్పవచ్చు. కేవలం డబ్బుల కోసమే ఈ ప్రాజెక్టుపై తెగ ప్రచారం చేస్తున్నారని చెప్పవచ్చు. ఎందుకంటే ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల అప్పులపాలైన ఏపీ సర్కారు, బనకచర్ల కోసం మరో రూ. 82వేల కోట్ల అప్పు చేసేందుకు ఎందుకు తెగిస్తోందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అసలు అక్కడ వరద జలాలే లేవని కేంద్ర సంస్థలు చెబుతున్నా.. ఈ ప్రాజెక్ట్ మరో కాళేశ్వరంలా మారి, ఏపీ పాలిట తెల్ల ఏనుగు అవుతుందని అక్కడి ఇరిగేషన్ నిపుణులు, మేధావులు హెచ్చరిస్తున్నా చందరబాబు మాత్రం ఎక్కిడికి వెళ్లినా బనకచర్ల అంటూ తీవ్రంగా ప్రచారం చేస్తున్నారు. మిగులు జలాలు అంటూ పలవరిస్తున్నారు. దీని వెనుక అసలు కారణం వేరే ఉందనే వాదన వినిపిస్తున్నది. గతంలో తెలంగాణలో కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి లాంటి కీలక ప్రాజెక్టులతో పాటు అటు- ఏపీలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ లాంటి భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టి లక్షల కోట్లు సంపాదించిన ఓ బడా కాంట్రాక్ట్ సంస్థే.. ఇప్పుడు ఈ బనకచర్ల ప్రాజెక్టునూ చేపట్టేందుకు ముందుకు వచ్చినట్లు తెలిసింది. అవసరమైతే తెలంగాణ ప్రభుత్వాన్ని ఒప్పిస్తానని ఆ కాంట్రాక్ట్ సంస్థ ఆఫర్ ఇచ్చినట్లు అక్కడి అధికార, రాజకీయ, మేధావి వర్గాల్లో చర్చ జరుగుతున్నది. మొత్తమ్మీద 40,500 ఎకరాల వ్యవసాయ భూములు, 17 వేల ఎకరాల అటవీ భూములు సేకరించి, 18 గ్రామాలను ముంచి, 10 లిఫ్టులు పెట్టి, నెలనెలా కరెంట్‌కు వేల కోట్లు- ఖర్చు పెడ్తూ 575 కిలోమీటర్లకు గోదావరి నీళ్లు ఎత్తిపోయడం అసాధ్యమని వేరుగా చెప్పనక్కరలేదు. ఎందుకంటే కాళేశ్వరంలో ఇలాగే జరిగింది. మహాద్భుత కట్టడంగా ఆనాడు కెసిఆర్ ప్రచారం చేసి లక్షకోట్లు తగలేశారు. గోడకేసిన సున్నంలా చేశారు. కేవలం తమవారి, తన పొలాలు పారించుకునేలా కాళేశ్వరం డిజైన్ చేసుకున్నారు. ఈ విమర్శలపై ఆరోపణలు వచ్చినా పెద్దగా విచారణ సాగడం లేదు. కాళేశ్వరంలో ఎవరు ఎంత తిన్నారో కానీ అధికారులు మాత్రం కోట్లకు పడగ లెత్తారు. ఇందులో భాగస్వాములు అయిన అధికారులు ఎసిబికి చిక్కి కేసులు ఎదుర్కొంటున్నారు. ఊచలు లెక్క పెడుతున్నారు. ఇకపోతే బనకచర్ల పేరుతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసి, శ్రీశైలం నుంచి కృష్ణా నీటిని మళ్లించే ఎత్తుగడ కూడా ఇందులో దాగివుందని స్పష్టమవుతున్నది. బీఆర్‌ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టులో కెసిఆర్ అవలంబించిన విధానాలనే బనకచర్ల ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు ఫాలో అవుతున్నారని అనిపిస్తోంది. 10 లిఫ్టులు, 38 కిలోమీటర్ల పొడవైన సొరంగాల ద్వారా 575 కిలోమీటర్ల దూరంలో ఉన్న బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌కు గోదావరి నీళ్లను తరలించేలా పీబీ లింక్ ప్రాజెక్టును రూ.82 వేల కోట్లతో నిర్మించాలని ఏపీ నిర్ణయించింది. ఇది అంచనా మాత్రమే. ప్రాజెక్టు పూర్తయ్యే సరికి మొత్తం ఖర్చు రూ.లక్ష కోట్లు- దాటనుంది. ఈ క్రమంలో ఇప్పటికే పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు నీళ్లను తరలించే సెగ్మెంట్ పనులకు టెండర్లను పిలిచేందుకు ఏపీ సర్కారు రెడీ అవుతోంది. పనిలో పనిగా సెగ్మెంట్ పనులను సైతం సమాంతరంగా చేసే అంశంపైనా కసరత్తు చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలక పనులు దక్కించుకున్న ఓ బడా కాంట్రాక్ట్ సంస్థే బనకచర్ల మెయిన్ వర్క్స్ చేపట్టేందుకు ముందుకు వచ్చి నట్లు తెలిసింది.దాదాపు రూ.50 వేల కోట్ల పనులను అప్పనంగా పంచే ప్రయత్నాలు జరుగుతున్నాయనే చర్చ ఏపీ అధికార, రాజకీయ, మేధావి వర్గాల్లో జరుగుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో దాదాపు 56 సబ్ కాంట్రాక్ట్ పనులను ఆనాటి బీఆర్‌ఎస్ సర్కారు ఇచ్చిందని కాళేశ్వరం కమిషన్ విచారణలో ఇప్పటికే తేలింది. ఇప్పుడు బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలోనూ అదే రీతిలో సబ్ కాంట్రాక్టుల దందాకు తెరలేపు తున్నట్టు తెలుస్తోంది. లక్షల కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మించినా ప్రయోజనం ఉండదని మేధావులు సైతు అంగీకరిస్తున్నారు. పోలవరం పూర్తయితే తప్ప నీటి చుక్క కూడా తరలించే పరిస్థితి లేనప్పటికీ చంద్రబాబు మాత్రం బనకచర్ల ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేస్తానని చెప్పడంపై ఏపీలో ఇరిగేషన్ నిపుణులు, మేధావులు, ఆర్థికవేత్తల నుంచి విస్మయం వ్యక్తమవుతోంది. ఈ క్రమం లోనే బనకచర్లకు వ్యతిరేకంగా విజయవాడ కేంద్రంగా ఇటీవల ఆలోచనాపరుల వేదిక పురుడుపోసుకుంది. ఈ మేరకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వేదిక బాధ్యులు మాజీ డీజీపీ ఏబీ వెంకటేశ్వర్రావు, కంభంపాటి పాపారావు, అక్కినేని భవాని ప్రసాద్, టి.లక్ష్మీ నారాయణ ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశారు. ఇప్పటికే 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకు పోయిన ఏపీపై బనకచర్ల ప్రాజెక్టు మరో గుదిబండలా మారబోతోందని, అందుకే ప్రాజెక్టును అడ్డుకోవాలని ప్రజల్ని హెచ్చరిస్తున్నారు. దీనితో అయినా కేంద్రం ఇలాంటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది.

# ఉరిశిక్ష పడి తీరాల్సిందే

- నిమిష కేసులో కొత్త మలుపు
- బ్లడ్‌మనీకి అంగీకించేది లేదన్న మృతుడి సోదరుడు
- న్యాయం కోసం ఎదురు చూస్తున్నామని వెల్లడి
- ఆమెకు శిక్ష పడాల్సిందేనని డిమాండ్



**న్యూఢిల్లీ, జూలై 16:** యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటున్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. బుధవారం అమలు కావాల్సిన ఉరిశిక్ష తాత్కాలికంగా వాయిదా పడటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. బాధిత కుటుంబాన్ని బ్లడ్ మనీకి ఒప్పించేందుకు సమయం చిక్కిందని అంతా భావించారు. కానీ, అంతలోనే మృతుడి సోదరుడు అబ్దుల్ ఫత్తా మెహదీ బాంబు పేల్చాడు. నేరానికి క్షమాపణ అంటూ ఉండదని.. చేసిన తప్పుకు నిమిషకు శిక్ష పడాల్సిందేనని ఫేస్ బుక్ వేదికగా పోస్ట్ చేశారు. తాము ఎలాంటి బ్లడ్ మనీని అంగీకరించమన్నారు. బుధవారం శిక్ష అమలు తాత్కాలికంగా నిలిపేసిన అనంతరం మృతుడి సోదరుడు ఫేస్ బుక్‌లో ఇలా పోస్ట్ చేశాడు. ఈ వాయిదాను మేం ఊహించలేదు. మా కుటుంబం రాజీ కుదిర్చేందుకు చేసిన ప్రతిపాదనలు అన్నింటినీ తిరస్కరించింది. ఈ ప్రయత్నాలు మాకు కొత్తేమీ కావు. ఎన్ని విధాలా ఒత్తిడి చేసినా మేం మా అభిప్రాయాన్ని మార్చుకోం. బ్లడ్ మనీకి అంగీకరించే ప్రసక్తే లేదు. నా సోదరుడిని హత్య చేసిన ఆమెకు ఉరిశిక్ష పడితీరాల్సిందే. క్షమాపణ అనే మాటే లేదు. మాకు కావాల్సింది డబ్బు కాదు. న్యాయం అని పోస్ట్ చేశారు. యెమెన్ చట్టం ప్రకారం, మరణించిన వ్యక్తి కుటుంబం నిందితులను క్షమించి పరిహారానికి అంగీకరిస్తే శిక్షను రద్దు చేయవచ్చు. అందుకే ఈ విషయమై చాలా కాలం నుంచి భారత ప్రభుత్వం యెమెన్ స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్‌తో నిరంతర చర్చలు జరుపుతోంది. మరో పక్క మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ మృతుడి కుటుంబంతో క్షమాధనానికి ఒప్పుకునేందుకు తీవ్ర చర్చలు జరిపారు. నిమిష కుటుంబం బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 8. 6కోట్లు) క్షమాధనం ఇచ్చేందుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఇక నిమిషకు బతికే అవకాశాలు లేవని ఆందోళన వ్యక్తం అవుతోంది.

# కాళేశ్వరంలో అవినీతి జలగలు

- ఏసీబీ దాడులతో పట్టుబడుతున్న అధికారులు
- అవినీతిపై దృష్టి సారించిన ఈడి



**హైదరాబాద్,జూలై 16 :** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో క్రమ క్రమంగా అవినీతి అధికారుల దోపిడీ వెలుగులోకి వస్తోంది. ఏసీబీ దాడులతో ఒక్కొక్కరి బాగోతం బయటపడుతోంది. అక్రమంగా వందల కోట్లు దిగమింగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, ప్రపంచంలోనే అతిపెద్ద బహుళ-దశల లిఫ్ట్ ఇరిగేషన్ పథకంగా ప్రచారం పొందింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో అనేక అక్రమాలు, నాణ్యతా లోపాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. మేడిగడ్డ బ్యారేజీ వద్ద పియర్లు కుంగిపోవడం, నిర్మాణంలో లోపాలు, డిజైన్ లోపాలను నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, ఈ ప్రాజెక్టులో పనిచేసిన అధికారులపై అవినీతి ఆరోపణలు తీవ్రమయ్యాయి. ఈ విషయంపై జస్టిస్ పీసీ ఘోస్ కమిషన్ విచారణ జరుపుతోంది. ఈడీ ఈ కేసులో నగదు లావాదేవీలపై దృష్టి సారించింది. ఈ క్రమంలో మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ మురళీధర్ రావు ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. ఆయనపై అవినీతి ఆరోపణలు రావడంతో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంతో సహా 10 ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు నిర్వహించగా, దాదాపు 200 కోట్ల రూపాయల విలువైన ఆస్తులు గుర్తించారు. ఇందులో విల్లాలు, ఫ్లాట్‌లు, ఓపెన్ ఎ÷-లాట్‌లు, వాణిజ్య భవనాలు, బ్యాంక్ డిపాజిట్లు, బంగారం వంటివి ఉన్నాయి. ఈ క్రమంలో ఈ ప్రాజెక్టులో పనిచేసిన మరికొంత మంది ఇంజనీర్లపై కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఫోకస్ చేసింది. ప్రభుత్వ ధనాన్ని సొంత కంపెనీల్లో పెట్టుబడులుగా మళ్లించడం, విదేశాల్లో ఖరీదైన డెస్టినేషన్ వెడ్డింగ్‌లు నిర్వహించడం వంటి అక్రమాలపై ఈడీ విచారణను ముమ్మరం చేసింది. ఈ సందర్భంగా, మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ మురళీధర్ రావు, ఎక్స్‌క్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్, మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ భూక్యా హరిరామ్ నాయక్ సహా పలువురిపై ఆరోపణలు ఉన్నాయి.ఈడీ దృష్టి ఇప్పుడు మురళీధర్ రావు కొడుకు అభిషేక్ రావు నడుపుతున్న కంపెనీలపై కూడా ఫోకస్ చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు సంబంధిత లావాదేవీల ద్వారా అక్రమంగా సంపాదించిన డబ్బును అభిషేక్ రావు కంపెనీల్లో పెట్టు-బడులుగా మళ్లించినట్లు- ఆరోపణలు ఉన్నాయి. ఈ పెట్టు-బడులపై ఈడీ విచారణను ముమ్మరం చేసింది. ఈ కేసులో ఏసీబీ గుర్తించిన ఆస్తులు, లావాదేవీల వివరాలను ఈడీ అధికారులు కోరనున్నారు. క్స్‌క్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్ కూడా కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు ప్యాకేజీలలో పనిచేశారు. ఆయన ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అరెస్టు చేసింది. 13 ప్రాంతాల్లో నిర్వహించిన సోదాల్లో 4500 చదరపు అడుగుల ఫ్లాట్, విల్లా, 19 రెసిడెన్షియల్ ఎ÷-లాట్‌లు, 16 ఎకరాల వ్యవసాయ భూమి, హోటల్ పెట్టు-బడులు వంటి ఆస్తులు గుర్తించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, శ్రీధర్ తన కొడుకు పెళ్లి కోసం థాయ్‌లాండ్‌లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి డెస్టినేషన్ వెడ్డింగ్ నిర్వహించారు. ఈ ఖర్చులపై ఈడీ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ లావాదేవీల వెనుక ఉన్న ఆర్థిక వనరులను గుర్తించేందుకు విచారణ చేపడుతోంది. మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ భూక్యా హరిరామ్ నాయక్ కూడా ఈ కేసులో ఆరోపణలను ఎదుర్కొంటు-న్నారు. ఏసీబీ ఏప్రిల్‌లో ఆయనను అరెస్టు చేసింది. 13 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించగా, విలాసవంతమైన విల్లాలు, భూములు, బంగారు ఆభరణాలు, బ్యాంక్ డిపాజిట్లు- వంటి ఆస్తులు గుర్తించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని, అక్రమ లావాదేవీల ద్వారా ఆస్తులు కూడబెట్టినట్లు- ఆరోపణలు ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో మొదటిసారిగా ఈడీ నగదు లావాదేవీలపై దృష్టి సారించింది. ఈ ప్రాజెక్టు నిధులను అక్రమంగా సొంత కంపెనీల్లో, విదేశీ ఖర్చుల్లో పెట్టు-బడులుగా మళ్లించినట్లు- ఆరోపణలు ఉన్నాయి. ఈడీ, ఏసీబీ నుంచి మురళీధర్ రావు, నూనె శ్రీధర్, హరిరామ్ నాయక్‌లకు సంబంధించిన అవినీతి కేసు వివరాలను కోరనుంది. ఈ విచారణ ద్వారా, ప్రాజెక్టు నిధుల దుర్వినియోగం, బినామీ లావాదేవీలు, అక్రమ ఆస్తుల సముపార్జన వంటి అంశాలను లోతుగా పరిశీలించనుంది.

# ఢిల్లీ స్కూళ్లకు బాంబు బెదిరింపులు

## బెదిరింపులు అన్నీ ఫేక్ అని తేల్చిన పోలీసులు

## ఫేక్ బెదిరింపులకు పాల్పడ్డ 12 ఏళ్ళ బాలుడి అరెస్ట్

**న్యూఢిల్లీ, జూలై 16 :** దేశ రాజధాని ఢిల్లీలో పలు స్కూళ్లకు వరుస బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. బుధవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. బుధవారం ఉదయం ఢిల్లీలోని ఐదు ప్రైవేట్ స్కూళ్లకు బాంబు బెదిరింపు ఈమెయిల్స్ రావడం కలకలం రేపింది . దీంతో అధికారులు వేగంగా స్కూళ్లను ఖాళీ చేయించారు. పెద్ద ఎత్తున భద్రతా తనిఖీలు చేపట్టారు అధికారులు. ఢిల్లీలోని స్కూళ్లకు బాంబు బెదిరింపులు రావడం ఇది వరుసగా మూడో రోజు కాగా.. ఇప్పటిదాకా వచ్చిన బెదిరింపులు అన్నీ ఫేక్ అని పోలీసులు తేల్చారు. ఫేక్ బెదిరింపులకు పాల్పడ్డ 12 ఏళ్ళ బాలుడిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం వేరువేరు సమయాల్లో 5 స్కూళ్లకు బాంబు బెదిరింపులు వచ్చినట్లు తెలిపారు అధికారులు. ఉదయం 5 :26 గంటలకు ద్వారకలోని సెయింట్ థామస్ స్కూల్ కి బెదిరింపులు వచ్చాయని.. ఆ తర్వాత 6: 30 గంటలకు వసంత్ కుంజ్ లోని వసంత్ వ్యాలీ స్కూల్ కి, 8 : 12 గంటలకు హౌజ్ ఖాస్ లోని మదర్ ఇంటర్నేషనల్ స్కూల్ కి, 8: 11 నిమిషాలకు వెస్ట్ విహార్ లోని రిచ్ మాండ్ స్కూల్ కి బెదిరింపు మెయిల్స్ వచ్చినట్లు- తెలిపారు అధికారులు. విషయం తెలుసుకున్న వెంటనే స్కూళ్లకు చేరుకున్న భద్రతా బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారని.. ఎక్కడా కూడా అనుమానాస్పద వస్తువులు లభించలేదని స్పష్టం చేశారు అధికారులు. ఈ క్రమంలో ముందు జాగ్రత్త చర్యగా పలు స్కూళ్లకు సెలవు ప్రకటించాయి యాజమాన్యాలు. మొత్తం మీద, ఇటీవల కాలంలో ఢిల్లీలోని తొమ్మిది పాఠశాలలకు ఇటు-వంటి పది బెదిరింపు ఈమెయిల్స్ వచ్చినట్లు- తెలిపారు అధికారులు. స్కూళ్లకు వచ్చిన బాంబు బెదిరింపు ఈ మెయిల్స్ అన్ని ఫేక్ అని తేల్చిన అధికారులు అనుమానాస్పద వస్తువులేవి లభించలేదని స్పష్టం చేశారు.




# ట్రంప్ ప్రకటనలపై సమాధానం ఇవ్వాలి

## పార్లమెంట్ వేదికగా ప్రధాని స్పందించాలి

## ఎక్స్ వేదికగా కాంగ్రెస్ నేత జైరామ్ డిమాండ్

**న్యూఢిల్లీ, జూలై 16 :** ఈ నెల 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగనున్న తరుణంలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ప్రశ్నల వర్షం కురిపించడానికి సమాయత్తం అవుతోంది. భారత్ పాక్‌ల మధ్య కాల్పుల విరమణ తానే చేశానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు పునరుద్ఘాటించిన సంగతి తెలిసిందే. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలపై పార్లమెంట్‌లో ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. కాంగ్రెస్ కార్యదర్శి జైరాం రమేశ్ భారత్‌తో వాణిజ్య ఒప్పందంపై ట్రంప్ చేసిన వ్యాఖ్యాలను ట్యాగ్ చేస్తూ సామాజిక మాధ్యమంలో ఓ పోస్టు చేశారు. అందులో భారత్ పాక్ మధ్య అణు యుద్ధాన్ని తానే అపానని ట్రంప్ 23 సార్లు పునరుద్ఘాటించారు. ఈ నెల 21 నుంచి వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు జరగనున్నాయి. లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రధాని మోదీ దీనిపై స్పష్టమైన సమాధానం చెప్పాలి. దేశ ప్రజలు తెలుసుకోవాలనుకుంటున్నారని జైరాం రమేశ్ పోస్టులో పేర్కొన్నారు. భారత్ పాక్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం తానే చేశానని ట్రంప్ తాజాగా సోమవారం మళ్లీ పునరుద్ఘాటించారు. మే 10 నుంచి ట్రంప్ భారత్ పాక్ మధ్య సయోధ్య కుదిర్చినట్లు- సోషల్ మీడియాలో ప్రకటిస్తూ వస్తున్నారు.

# రాష్ట్రపతి భవన్‌లో కన్నప్ప ప్రదర్శన

**న్యూఢిల్లీ, జూలై 16:** మంచు విష్ణు హీరోగా తెరకెక్కిన భక్తి చిత్రం 'కన్నప్ప'. దిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఈ సినిమాని ప్రత్యేకంగా ప్రదర్శించారు. సినిమా చూసిన సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ అధికారులు.. విష్ణు నటనను కొనియాడారు. ఈ స్పెషల్ షోపై చిత్ర బృందం ఆనందం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. భక్తి కథ, సాంస్కృతిక ప్రాముఖ్యానికి దక్కిన ఈ గుర్తింపు గర్వకారణమని పేర్కొంది.శివ భక్తుడు కన్నప్ప జీవితాధారంగా రూపొందిన ఈ సినిమా జూన్ 27న బాక్సాఫీసు ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. విష్ణు నటన, ఎమోషన్స్, క్లైమాక్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రుద్రగా ప్రభాస్, శివపార్వతులుగా అక్షయ్‌కుమార్- కాజల్, కిరాతుడిగా మోహన్‌లాల్ అలరించారు. ముకేశ్ కుమార్ సింగ్ దర్శకుడు.

# దరఖాస్తులు పరిశీలించాక కొత్త కార్డులు

## ఆన్‌లైన్‌లో పరిశీలన అయ్యాక జారీ

**నిజామాబాద్, జూలై 16:** ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కొత్త రేషన్ కార్డులు 771 జారీ కానున్నాయి. పాత వాటితో పాటు, కొత్త కార్డుల్లో అదనంగా 1,73,388 మంది సభ్యులను చేర్చారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి కొత్త కార్డులు జారీ చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇది నిరంతర పక్రియ. కొత్త కార్డుల పంపిణీ ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఆదేశాల తర్వాత లబ్ధిదారులకు ఇస్తాం. ఇప్పటికే పత్రాలు వచ్చాయి. ఆన్‌లైన్‌లో వచ్చే అప్లికేషన్లను పరిశీలిస్తూ వెంటనే జారీ చేస్తున్నాం. ఇంకా జారీ చేస్తాం అని అన్నారు. నియోజకవర్గాల వారీగా మీటింగ్‌లు నిర్వహించి కార్డుల పంపిణీ చేసే అవకాశముందని అధికారులు పేర్కొంటున్నారు. దీనిపై ఉన్నతాధికారుల నుంచి సమాచారం రావాల్సి ఉందని చెబుతున్నారు. సీఎం సందేశంతో కూడిన లేఖలు ఇప్పటికే డీఎస్‌వో ఆఫీసులకు చేరాయి. కార్డులతోపాటు–, లబ్ధిదారుల సంఖ్య పెరిగిన దృష్ట్యా బియ్యం కోటా పెరగనుంది. ఈ నెలలో కొత్తగా జారీ అవుతున్న కార్డులు, కొత్త సభ్యులకు సెప్టెంబర్ నెలలో రేషన్ బియ్యం ఇస్తారు. ఇప్పటికే ఆగస్టు నెల వరకు 3 నెలల కోటాను జూన్ లోనే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కొత్త కార్డులు ఇస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ సర్కార్ కొత్తగా రేషన్ కార్డులతో పాటు–, ఇది వరకు ఉన్న కార్డుల్లో కొత్త సభ్యుల పేర్లు చేర్చే పక్రియ చేపట్టింది. గ్రామాలు, టౌన్‌లలో ప్రజా పాలన మీటింగ్‌లు నిర్వహించి అప్లికేషన్లు స్వీకరించారు. దీంతో పాటే మీసేవలో అప్లికేషన్లు తీసుకున్నారు. గత కొన్ని నెలలుగా పాత రేషన్ కార్డుల్లో సభ్యులను చేర్చటం, కార్డుల జారీ పక్రియ నిర్వహిస్తోంది. అప్లికేషన్లను వెరిఫికేషన్ చేసి అర్హులైన వారికి ఆన్ లైన్‌లో ఎంట్రీ చేసి కార్డులు ఇస్తారు. ఇప్పటికే కొత్త సభ్యులను పాత కార్డుల్లో చేర్చిన వారికి కూడా బియ్యం వచ్చాయి. చాలా మంది కొన్నేళ్లుగా రేషన్ కార్డుల కోసం, కొత్త సభ్యులను చేర్చటం కోసం మీసేవాతో పాటు, ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకున్నారు. గ్రామాలకు వచ్చే ప్రజాప్రజా ప్రతినిధులకు, అధికారులకు విన్నవించారు. కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో కూడా తమకు రేషన్ కార్డులు ఇప్పించాలని వినతిపత్రాలు ఇచ్చారు. కొత్త కార్డులను జారీ చేయడంతో పాటు–, మెంబర్లను చేర్చడం పై గత ప్రభుత్వం దృష్టి సారించలేదు. దీంతో ప్రతి జిల్లాలో వేలాది సంఖ్యలో అప్లికేషన్లు ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి.

# పహల్గామ్ దాడిలో సంచలన విషయాలు

## హంతక మూఠా సంతోషంతో గాల్లోకి నాలుగు రౌండ్లు కాల్పులు



**శ్రీనగర్, జూలై 16:** పహల్గామ్ ఉగ్ర దాడి యావత్తు దేశాన్ని కాకుండా ప్రపంచాన్ని కలవరపాటుకు చేసింది. నలుగురు ముష్కరులు తు–పాకులతో చెలరేగిపోయారు. మహిళలు, పిల్లల్ని వదిలేసి భర్తలను చంపేశారు. ఇలా 26 మందిని ఉగ్రవాదులు పొట్టనపెట్టుకున్నారు. ఇక ఈ కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. దర్యాప్తులో భాగంగా ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన స్థానికులను అరెస్ట్ చేశారు. అలాగే సంఘటనాస్థలిలో ఉన్న ప్రత్యక్ష సాక్ష్యులను అధికారులు విచారించారు. అయితే పహల్గామ్‌లో ఉగ్రవాదులు తమ పని పూర్తి చేశాక.. సంతోషంతో గాల్లోకి నాలుగు రౌండ్లు కాల్పులు జరిపారని ప్రత్యక్ష సాక్షి ఒకరు అధికారులకు వెల్లడించాడు. ఆ దృశ్యాలను ప్రత్యక్షంగా చూసినట్లుగా పేర్కొన్నాడు. ఇక ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. బాట్కోట్ నుంచి పర్వైజ్ అహ్మద్ జోథర్, హిల్ పార్కు నుంచి బషీర్ అహ్మద్ జోథర్‌గా గుర్తించారు. బాట్కోట్, హిల్ పార్క్ రెండు ప్రాంతాలు కూడా పహల్గామ్‌లోనే ఉన్నాయి. విచారణలో ముగ్గురు ఉగ్రవాదుల వివరాలను వెల్లడించారు. ఉగ్రవాదులు... లష్కరే తోయిబాతో అనుబంధంగా ఉన్న పాకిస్థాన్ పౌరులుగా నిర్ధారించారు. హిల్ పార్కులోని ఒక గుడిసెలో ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించారు. ఆహారం, లాజిస్టికల్ మద్దతు అందించారు. ఇక పర్వైజ్, బషీర్‌ను చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివార) చట్టం, 1967లోని సెక్షన్ 19 కింద అరెస్టు చేశారు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని దర్యాప్తు అధికారి మీడియాకు తెలిపారు. ఇక ప్రత్యక్ష సాక్షి దర్యాప్తు సంస్థతో కీలక విషయాలు పంచుకున్నాడు. 26 మందిని చంపిన తర్వాత ముగ్గురు ఉగ్రవాదులు వెళ్లిపోతుండగా తనను ఆపారని చెప్పాడు. కల్మా పఠించమని అడిగారని.. తాను స్థానిక యాసలో మాట్లాడడంతో తనను విడిచిపెట్టేశారని పేర్కొన్నాడు. అనంతరం సంతోషంగా నాలుగు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపారని చెప్పుకొచ్చాడు. ఇక పర్వైజ్, బషీర్ కొండ దగ్గర నిలబడి.. ఉగ్రవాదుల వస్తువులను చూసుకున్నారని వెల్లడించాడు. కాల్పులు అయిపోయాక.. ముష్కరులు వస్తువులు తీసుకుని వెళ్లిపోయారని పేర్కొన్నాడు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో పర్యాటకుల్ని లక్ష్యంగా చేసుకుని ముష్కరులు దాడి చేశారు. మతం ఆధారంగా దాడి చేశారు. ముస్లిం వ్యతిరేకులను 26 మందిని చంపేశారు. అయితే ఈ దాడిలో నలుగురు ఉగ్రవాదులు పాల్గొన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

# రోడ్డుపక్కన పసికందు వదిలివేత

## అక్కున చేర్చుకున్న గ్రామస్థులు

**జనగామ, జూలై 16:** జిల్లాలో ఓ దారుణ ఘటన చోటు చేసుకుంది. కన్నపేగు బంధాన్ని తెంచుకుంటూ.. ఓ తల్లి రోడ్డు పక్కన పసికందును వదిలేసి వెళ్లిపోయింది. పసిబిడ్డ ఏడుపు విన్న స్థానికులు.. స్నానం పోసి అక్కున చేర్చుకున్నారు. పరిసర ప్రాంతాల్లో ఎంత వెతికినా ఆ బిడ్డ తల్లిదండ్రులు కనిపించలేదు. దాంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ముక్కు పచ్చలారని పసికందును బహిరంగ ప్రదేశంలో వదిలేసిన ఘటన జనగామ జిల్లాలో ఇప్పుడు కలకలం సృష్టించింది. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపురం గ్రామంలో రోడ్డుపై గుర్తుతెలియని మహిళ పసికందును వదిలేసి వెళ్లింది. బుధవారం తెల్లవారుజామున పసిబిడ్డ ఏడుపు వినిపిస్తుండటంతో.. సమీపంలోని స్థానికులు నిద్ర లేచి చూశారు. అప్పుడే పుట్టిన మగ శిశువు రోడ్డుపై గుక్కపెట్టి ఏడు–స్తున్నాడు. నడిరోడ్డుపై ముక్కు పచ్చలారని పసికందును చూసి స్థానికులు చలించిపోయారు. గ్రామంలోని ఒక వృద్ధురాలు చిన్నారిని చేరదీసి.. స్నానం చేయించింది. ఖిలాషాపురం గ్రామస్తులు పసిబిడ్డ తల్లిదండ్రుల కోసం చుట్టు–పక్కల అంతా వెతికినా లాభం లేకపోయింది. బిడ్డకు సంబంధించిన వారు ఎవరూ కనిపించకపోవడంతో గ్రామ పెద్దలు రఘునాథపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నారు. పసిబిడ్డ తల్లిదండ్రుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. చుట్టు–పక్కల వారా? లేదా దూరం ప్రాంతం నుంచి వచ్చి ఇక్కడ వదిలారా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మొత్తానికి ఈ ఘటన రఘునాథపల్లి మండలంలో చర్చనీయాంశంగా మారింది.

# అమరావతి కోసం మరో 40వేల ఎకరాలు

## రైతుల్లో తీవ్ర ఆందోళన...భయం

## ఉన్నది ఊడ్చేలా ఉన్నారన్న ఆందోళన



**అమరావతి :** అమరావతి రాజధానిలో మరికొంత భూసేకరణ అవసరమని భావించి, ఇటీవల కేబినేట్‌లో తీర్మానించారు. మరో 40వేల ఎకరాలు సేకరించేందుకు అంగీకరించారు. దీంతో ఇప్పుడు రాజధాని గ్రామాల్లో అలజడి చెలరేగుతోంది. ఇప్పటికే భూములు ఇచ్చినరైతులకు ఎలాంటి ఆర్థిక ప్రతిఫలం దక్కలేదు. మళ్లీ భూములనగానే రైతుల్లో గుబులు మొదలయ్యింది. 40వేల ఎకరాలు అంటేమామూలు విషయం కాదు. అయితే రైతుల్లో ఉన్న వ్యతిరేకతను చల్లబరిచే పక్రియను వేగవంతం చేశారు. భూమి లేని పేదలకు ఇస్తున్న పెన్షన్ల సంఖ్యను పెంచారు. రైతులకు ఇవ్వాల్సిన కౌలును ఒకటీ– రెండు రోజుల్లో చెల్లించేలా ఏర్పాట్లు చేస్తున్నామని గ్రామాల్లో ప్రచారం చేశారు. అలాగే మెడికల్ క్యాంపులు, ఇతరత్రా కార్యక్రమాలూ చేపట్టారు. భూ సమీకరణ పక్రియ చేపడుతున్నారా లేదా అనే అంశంపై సామాజిక మాధ్యమాల్లో వేర్వేరు రూపాల్లో ప్రచారం చేస్తున్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటి కంపెనీల ఏర్పాటు–కోసం రెండోదశ భూసమీకరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పుడే సమీకరించాలా? లేదా కొంత కాలం వేచి ఉండాలా అనే ఆలోచనలో పడ్డట్లు–తెలిసింది. 20, 496 ఎకరాలు సమీకరణ కింద తీసుకోవాలని ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన సిఆర్‌డిఏ అథారిటీ– సమావేశంలో నిర్ణయించిన సంగతి తెలిసిందే. దానిపై క్యాబినెట్లోనూ చర్చ జరిగింది. ఆమోదించిన సమయంలో ఎప్పుడు నోటిఫికేషన్ ఇవ్వాలనే అంశం నిర్ణయించలేదు. దీంతో పూలింగ్ పక్రియను ప్రారంభించలేదు. ఇప్పటికే . పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అందరి కంటే ముందుగా అమరావతి మండల పరిధిలోని గ్రామాల్లో సమీకరణ పక్రియపై రైతులతో సమావేశాలు నిర్వహించారు. అప్పట్లో రైతుల్లో పెద్దగా అవగాహన లేకపోవడంతో ఎమ్మెల్యే చెప్పారనే పేరుతో తలూపారు. ఈలోపు వారందరూ గత పూలింగ్ ఏరియాలో ఉన్న పరిస్థితులపై అధ్యయనం చేశారు. అనంతరం పూలింగ్‌కు భూములు ఇవ్వకూడదనే నిర్ణయానికి వచ్చారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి చేరడంతోపాటు– గతంలో సమీకరణకు ఇచ్చిన ప్రాంతంలో ప్లాట్లనే అభివృద్ధి చేయలేదనే అంశంపై పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అథారిటీ– ఆమోదం పొందినప్పటికీ ప్రభుత్వం ముందడుగు వేయడం లేదు. అమితు ప్రభుత్వానికి వీలైనప్పుడు ప్రక్రియ చేపడుతుందని అధికారులు తెలిపారు. నిర్దిష్ట కాలపరిమితి ఏమీ నిర్ధారించనందున ప్రభుత్వానికి వీలైన సమయంలో నిర్ణయం అమలు చేస్తుందని వివరించారు. సమీకరణ నిలిపేశారనే వార్తలు వస్తున్నాయని ప్రశ్నించగా పూలింగు నోటిఫికేషన్ విడుదల చేయకుండా నిలిపేయడం అనే ప్రశ్నే ఉత్పన్నం కాదని చెప్పారు.

# ముఖంచాటేసిన వర్షాలు


## నైరుతి కానరాక రైతుల్లో ఆందోళన
## వేసిన పంటలు దక్కుతాయా లేదా అన్న భయం



**వరంగల్ :** అనేక జిల్లాల్లో వర్షాలు రైతులను ఊరించి ఉసూరుమనిపించాయి. వానాకాలం సీజన్ ప్రారంభమై 45 రోజులు దాటుతున్నా, సరైన వానలు కురవకపోవడంతో వేసిన విత్తనాలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. మే నెల రెండో వారంలో కురిసిన వర్షాలతో అన్నదాతలు సంతోషపడ్డారు. కొందరు పత్తి విత్తనాలు నాటుకోగా, మరికొందరు వరి నారుమడులు దున్నుకున్నారు. ఇంకొందరు నేరుగా వడ్లు చల్లుకున్నారు. ఆ తర్వాత అడపాదడపా వర్షాలు తప్ప వానలు జోరందుకోవడం లేదు. దీంతో ఈ సీజన్‌లో ఇప్పటి వరకు లోటు– వర్షపాతమే నమోదైంది. వెదజల్లుడు పద్ధతిలో వేసిన వరి పొలాలతో పాటు, నారుమడులు, పత్తి మొక్కలు ఎండే పరిస్థితి వచ్చింది. వాటిని కాపాడుకునేందుకు అన్నదాతలు కష్టాలు పడుతున్నారు. బావి, బోర్లున్న రైతులు నీటి తడులు కట్టుకుంటుండగా, పూర్తిగా వర్షాధారంపైనే పంటలు వేసిన రైతులు మాత్రం చినుకు పడకపోతుందా అని ఆశగా ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. అనేక మండలాల్లో లోటు వం–ర్షపాతం నమోదైంది. సాధారణం కంటే తక్కువగా వర్షాలుపడ్డాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొంత భిన్నమైన పరిస్థితి ఉంది. 23 మండలాలకు గాను 11 మండలాల్లో లోటు– వర్షపాతం నమోదైంది. నాలుగు మండలాల్లో సాధారణం కంటే ఎక్కువగా వర్షాలు పడగా, మిగిలిన 8 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. పినపాకలో 46.8 శాతం, కరకగూడెంలో 46.5 శాతం, దుమ్ముగూడెంలో 42.7, మణుగూరులో 34.7 శాతం లోటు– వర్షపాతం నమోదైంది. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల కారణంగా నారుమడులు ఎండిపోతున్న విషయాన్ని బాధిత రైతులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో నాలుగు రోజుల కింద సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని విడుదల చేశారు. రెండ్రోజుల కింద పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని విడుదల చేశారు. నాలుగైదు రోజుల్లో ఆయకట్టు– మండలాల పరిధిలో ఈ ప్రాజెక్టుల ద్వారా విడుదల చేసిన నీరు పంటలకు ఉపయోగపడే అవకాశం ఉంది. ఆయకట్టు– లేని మండలాల్లో మాత్రం పూర్తిగా వర్షాలపైనే ఆధారపడి ఉండడంతో వానలు ముమ్మరంగా కురిస్తే తప్ప పంటలను దక్కించుకునే పరిస్థితి లేదు. సరైన వర్షాలు లేక మొలిచిన పత్తి మొక్కలు వాడిపోతున్నాయి.. మొదట వేసిన విత్తనాలు మొలవకపోవడంతో రెండోసారి వేయాల్సి వచ్చింది. వాన వస్తేనే పెట్టిన పెట్టుబడులైనా వస్తాయని ఆశ పడుతున్నారు. జులై నెల సగం గడిచినా ఆశించిన మేర వర్షాలు పడకపోవడంతో నారు ముదిరిపోతోంది. మరో వారం రోజుల్లో వర్షాలు పడకపోతే నారు పనికి రాకుండా పోతుంది. లక్షలాది మంది రైతుల పరిస్థితి ఇదే విధంగా ఉంది. వానాకాలం ప్రారంభమై నెలన్నర గడిచినా కనీస వర్షపాతం నమోదు కాకపోవడంతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. లోటు వర్షపాతం నమోదు కావడం కలవరపెడుతోంది. ప్రస్తుత సీజన్‌లో లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేస్తారని వ్యవసాయ అధికారులు అంచనా వేయగా జులై రెండో వారం గడిచినా 20 శాతం పంటలు కూడా సాగులోకి రాలేదు. ఉమ్మడి మెదక్ జిల్లాలో వరి 3.6 లక్షల ఎకరాల్లో సాగు జరుగుతుందని అంచనా వేస్తే ప్రస్తుతం 30 వేల ఎకరాలలోపే సాగవుతుంది. 1.20 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తారని అంచనా వేయగా 60 వేల ఎకరాల్లో మాత్రమే గింజలు విత్తారు. మొక్కజొన్న 30 వేల ఎకరాల్లో అంచనా వేయగా 15 వేలు, కందులు 10 వేల ఎకరాల అంచనాల్లో 3 వేల ఎకరాల్లో మాత్రమే సాగు చేస్తున్నారు. జిల్లాలో జులై రెండో వారం నాటికి 183.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా ఇప్పటి వరకు 155.9 మిల్లీ మీటర్ల వర్షం మాత్రమే కురిసింది. సాధారణ వర్షపాతంలో 27.3 లోటు– వర్షపాతం నమోదైంది.

# కర్కాటక సంక్రమణం

## దక్షిణాయనం ప్రారంభం (ఆధ్యాత్మిక చింతన )




**తిరుమల:** ఇంగ్లీష్ క్యాలెండర్ ప్రకారం ప్రతి జనవరి 15 నుండి జూలై 15 వరకు ఉత్తరాయణం అని జూలై 16 నుండి జనవరి 14 వరకు ఉండే కాలాన్ని దక్షిణాయణం అని అంటారు.ఖగోళ శాస్త్ర పరంగా చూస్తే సూర్యుడి గమనంలో కలిగిన మార్పులే ఉత్తరాయణ, దక్షిణాయనాలు. 'అయనం' అంటే ప్రయాణం అని అర్థం. దక్షిణాయనం అంటే దక్షిణ దిశగా ప్రయాణం చేయడమనే అర్థం వస్తుంది. సూర్యుడు తూర్పు దిశలో ఉదయిస్తాడని మనకు తెలుసు. కానీ మనం సూర్యోదయాన్ని గమనిస్తే, అది సరిగ్గా తూర్పు దిశలో జరగదు. సూర్యుడు సరిగ్గా తూర్పు దిశ మధ్యలో ఉదయించేది సంవత్సరంలో 2 రోజులు మాత్రమే. మొదటిది సెప్టెంబరు 23, రెండవది మార్చి 21. మిగితా రోజులలో 6 నెలల కాలం కాస్త ఈశాన్యానికి దగ్గరగానూ, మరో 6 నెలల కాలం ఆగ్నేయానికి దగ్గరగానూ సూర్యోదయం జరుగుతుంది. సూర్యుడు ఈశాన్యానికి దగ్గరగా ఉదయించే కాలాన్ని 'ఉత్తరాయనం' అని, ఆగ్నేయానికి దగ్గరగా ఉదయించే కాలాన్ని 'దక్షిణాయనం' అని అంటారు. ఈ దక్షిణాయనంలో సూర్యుడు భూమధ్య రేఖకు దక్షిణ దిశలో పయనిస్తాడు.ఆధ్యాత్మికంగా చెప్పుకోలవలసి వస్తే ఉత్తరాయణం దేవతలకు పగలు అయితే, దక్షిణాయనం దేవతలకు రాత్రి కాలం. ఈ కాలంలో శ్రీమహావిష్ణువు యోగనిద్రలో ఉంటాడు. ఇటువంటి సమయంలో మనిషి ఎదుగుదలకు దైవశక్తి సహాయం బాగా అవసరం. అందుకే దేవతల శక్తిని ప్రేరేపించడనికి ఈ కాలంలో అనేక ఉపాసనలు చేస్తారు. అందువల్ల ఇది ఉపాసన కాలం కూడా అయ్యింది. సంవత్సరంలో ఉత్తారాయనానికి ఎంత విశిష్టత ఉందో, దక్షిణాయనానికి కూడా అంతే ఉంది. రెండు కాలపురుషుని అంతర్భాగాలే.

# నాలుగో టెస్ట్‌కు కరుణ్ నాయర్‌ను తప్పించే అవకాశం!

## తుది జట్టులోకి సాయి సుదర్శన్ లేదా అభిమన్యు ఈశ్వరన్!

భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీ ఆసక్తికరంగా సాగుతోంది. మూడు టెస్ట్‌లు ముగిసే సరికి ఇంగ్లండ్ 2-1తో ఆధిక్యంలో నిలిచింది. లార్డ్స్ వేదికగా ఆద్యంతం ఆసక్తిగా సాగిన మూడో టెస్ట్‌లో టీమిండియా 22 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఆఖరి రోజు చివరి సెషన్ వరకు సాగిన ఈ మ్యాచ్ అభిమానులకు కావాల్సిన అసలు సిసలు మజాను అందించింది. సునాయసంగా గెలవాల్సిన ఈ మ్యాచ్‌ను టీమిండియా చేజేతులా చేజార్చుకుంది. టెయిలెండర్స్ సాయంతో ఆఖరి వరకు జడేజా పోరాడినా ఫలితం లేకపోయింది. ఒక్క బ్యాటర్ అతనికి అండగా నిలిచినా భారత్ విజయం సాధించేది. మాంచెస్టర్ వేదికగా జులై 23 నుంచి నాలుగో టెస్ట్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించాలంటే నాలుగు విషయాల్లో మెరుగవ్వాలి. నాలుగో టెస్ట్‌లో టీమిండియా సరైన తుది జట్టుతో బరిలోకి దిగాలి. తొలి రెండు టెస్ట్‌ల్లో చెలరేగిన బ్యాటర్లు.. కాస్త సీమ్, స్వింగ్ ఉన్న వికెట్‌పై తేలిపోయారు. దాంతో 193 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా చేధించలేకపోయింది. ముఖ్యంగా కరుణ్ నాయర్ వైఫల్యం టీమిండియా కొంపముంచింది. అతను మూడు టెస్ట్‌ల్లో 0, 20, 31, 20, 40, 14 పరుగులతో దారుణంగా విఫలమయ్యాడు. నాలుగో టెస్ట్‌కు కరుణ్ నాయర్‌ను తప్పించే అవకాశాలు ఉన్నాయి. అతని స్థానంలో సాయి సుదర్శన్ లేదా అభిమన్యు ఈశ్వరన్ తుది జట్టులోకి రావచ్చు. రిషభ్ పంత్ గాయం కూడా ఆందోళన కలిగిస్తోంది. వర్క్‌లోడ్ నేపథ్యంలో జస్‌ప్రీత్ బుమ్రాకు రెస్ట్ ఇస్తారా? కొనసాగిస్తారా? అనేది కూడా చర్చనీయాంశంగా



మారింది. కుల్దీప్ యాదవ్‌ను తీసుకోవాలనే డిమాండ్ కూడా గత మూడు టెస్ట్‌లుగా గట్టిగా వినిపిస్తోంది. ఏది ఏమైనా పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు టీమిండియా సరైన కాంబినేషన్‌తో బరిలోకి దిగాలి. మూడో టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి భారత బౌలర్లు ఎక్స్‌ట్రాల రూపంలో 63 పరుగులు సమర్పించుకున్నారు. తొలి ఇన్నింగ్స్‌లో 31, రెండో ఇన్నింగ్స్‌లో 32 పరుగులు ఎక్స్‌ట్రాల రూపంలో ఇచ్చారు. ఈ మ్యాచ్‌లో భారత్ 22 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఎక్స్‌ట్రాలను నియంత్రించి ఉంటే భారత్ సునాయసంగా గెలిచేది. నాలుగో టెస్ట్‌లో ఎక్స్‌ట్రాలు ఇవ్వకుండా టీమిండియా కట్టడిగా బౌలింగ్ చేయాలి. ముఖ్యంగా వికెట్ కీపర్ అలర్ట్‌గా ఉండాలి. మూడో టెస్ట్‌లో పంత్ గాయపడటంతో ధ్రువ్ జురెల్ కీపింగ్ చేశాడు. వికెట్ల వెనుకాల అతను తడబడటంతో బైస్ రూపంలో పరుగులు వచ్చాయి. వీటిపై టీమిండియా ఫోకస్ పెట్టాలి. ఇంగ్లండ్ టాపార్డర్, మిడిలార్డర్‌ను పెవిలియన్ చేర్చుతున్న భారత బౌలర్లు.. టెయిలెండర్స్ మాత్రం త్వరగా ఔట్ చేయలేకపోతున్నారు. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ టెయిలెండర్స్ 8వ వికెట్‌కు 84 పరుగులు జోడించారు. తోకను త్వరగా కట్ చేస్తే టీమిండియా అవకాశాలు మరింత మెరుగవుతాయి. మూడో టెస్ట్ నాలుగో రోజు ఆటలో ఇంగ్లండ్ ఆటగాళ్ల కవ్వింపులు ఎక్కువయ్యాయి. చివరి సెషన్‌లో బ్యాటర్లను ఔట్ చేసేందుకు ఇంగ్లండ్ ఆటగాళ్లు నోటికి పనిచెప్పారు. గిల్‌ను కవ్వించారు. ఐదో రోజు ఆటలో నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజాలను రెచ్చగొట్టారు. 'నితీష్‌ను నీ స్థాయి ఏంటో తెలుసా.. ఐపీఎల్‌లో నోరు మెదపేవాడివి కాదు.'అనగా.. జడేజాను 'నువ్వెం కష్టపడ్డా బీసీసీఐ గుర్తించదు.. నీ పోరాటం వృథా'అంటూ నోరుపారేసుకున్నారు. ఈ స్లెడ్జింగ్ చూసి విరాట్ కోహ్లీ ఉంటే బాగుండని అంతా అనుకున్నారు. శుభ్‌మన్ గిల్ కూడా కోహ్లీ తరహాలోనే దూకుడు కనబర్చాలి. మాటకు మాట బదులివ్వాలి.

## టాపార్డర్ వైఫల్యంతోనే టీమిండియా ఓటమి

**మాజీ కెప్టెన్ సౌరవ్ గూంగూలీ**

టాపార్డర్ వైఫల్యంతోనే ఇంగ్లండ్‌తో మూడో టెస్ట్‌లో టీమిండియా ఓటమిపాలైందని మాజీ కెప్టెన్ సౌరవ్ గూంగూలీ అన్నాడు. రవీంద్ర జడేజా అద్భుత ప్రదర్శన కనబర్చినప్పుడు టాపార్డర్‌కు ఏమైందని ప్రశ్నించాడు. ఒక్క బ్యాటర్ మెరుగ్గా రాణించినా ఫలితం మరోలా ఉండేదని చెప్పాడు. భారత బ్యాటర్ల వైఫల్యం తీవ్ర నిరాశకు గురి చేసిందని అసహనం వ్యక్తం చేశాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌లో టీమిండియా 22 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. టెయిలెండర్స్ సాయంతో ఆఖరి వరకు రవీంద్ర జడేజా చేసిన పోరాటం వృథా అయ్యింది. ఓ దశలో భారత్ గెలిచేలా కనిపించింది. కానీ హైదరాబాద్ పేసర్ మహమ్మద్ సిరాజ్ చివరి వికెట్‌గా వెనుదిరగడంతో భారత ఓటమి లాంఛనమైంది. షోయబ్ బషీర్ వేసిన బంతి సిరాజ్ బాగానే డిఫెన్స్ చేసినా.. నెమ్మదిగా వెళ్లి వికెట్లను తాకింది. దాంతో భారత్‌కు ఓటమి తప్పలేదు. ఈ మ్యాచ్‌లో భారత్ ఓడినా.. రవీంద్ర జడేజా పోరాటం ఆకట్టుకుంది. దాంతో అందరూ అతనిపై ప్రశంసల జల్లు కురిపించారు. టీమిండియా ఓడినా బాధగా లేదని పోస్ట్‌లు పెట్టారు. అయితే జడేజా పోరాటం బాగానే ఉన్నా.. టాపార్డర్, మిడిలార్డర్ బ్యాటర్లకు ఏమైందని సౌరవ్ గంగూలీ



ప్రశ్నించాడు.'భారత ఓటమి తీవ్ర నిరాశకు గురి చేసింది. ఈ సిరీస్‌లో భారత్ బ్యాటింగ్ చేసిన తీరు చూస్తే.. ఈ 193 పరుగుల లక్ష్యాన్ని సునాయసంగా చేధించాల్సింది. జడేజా ఒంటరి పోరాటం చూసి భారత బ్యాటర్లు కచ్చితంగా నిరాశకు గురై ఉంటారు. ఎందుకంటే ఈ సిరీస్‌లో 2-1తో ఇంగ్లండ్‌పై ఆధిక్యం సాధించేందుకు ఇదో సువర్ణవకాశం. ముఖ్యంగా తమ సామర్థ్యానికి తగ్గట్లు ఆడలేదనే విషయాన్ని గ్రహించి భారత ఆటగాళు మరింత బాధపడి ఉండొచ్చని నేను అనుకుంటున్నాను. టాపార్డర్ బ్యాటర్లలో ఒక్కరు రాణించినా ఈ మ్యాచ్‌లో భారత్ గెలిచేది. జడేజా అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. అతను ఇలా బ్యాటింగ్ చేస్తున్నంత కాలం తన కెరీర్‌ను కొనసాగిస్తాడు. అతను చాలా కాలంగా జట్టులో ఉన్నాడు. దాదాపు 80 టెస్ట్‌లు, 200కి పైగా వన్డేలు ఆడాడు. అతని బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. జడేజా ఒక ప్రత్యేకమైన ఆటగాడు. గత కొన్నేళ్లుగా అతని బ్యాటింగ్ ఎంతో మెరుగైంది. ఎంతో అనుభవం కలిగిన జడేజా.. జట్టులో కీలకంగా మారాడు.'అని సౌరవ్ గంగూలీ చెప్పుకొచ్చాడు. 193 పరుగుల లక్ష్యచేధనకు దిగిన టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 170 పరుగులకే ఆలౌటైంది. రవీంద్ర జడేజా(61 నాటౌట్), కేఎల్ రాహుల్(39) టాప్ స్కోరర్లుగా నిలవగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. నాలుగో టెస్ట్ మాంచెస్టర్ వేదికగా జులై 23 నుంచి ప్రారంభం కానుంది.

## షోయబ్ బషీర్ స్థానంలో జట్టులోకి

# వెటరన్ లియామ్ డాసన్

ఇండియాతో మాంచెస్టర్ తో ఈనెల 23 నుంచి ప్రారంభమయ్యే నాలుగో టెస్టుకు సంబంధించి ఇంగ్లాండ్ కీలక మార్పు చేసింది. గాయపడిన స్పిన్నర్ షోయబ్ బషీర్ స్థానంలో వెటరన్ లియామ్ డాసన్ ను జట్టులోకి తీసుకుంది. మూడో రోజు రిషభ్ పంత్ కొట్టిన బంతిని అందుకునే ప్రయత్నంలో బషీర్ గాయపడిన సంగతి తెలిసిందే. అతని ఎడమ చేతి చిటికెన వేలు విరగడంతో సర్జరీ చేయనున్నారు. దీంతో మిగతా రెండు టెస్టులకు తనను జట్టు నుంచి తప్పించారు. ఆ స్థానంలో డాసన్ ని ఎంపిక చేశారు. నిజానికి బషీర్ స్థానంలో రెహాన్ అహ్మద్, జాక్ లీచ్, టామ్ హార్ట్ లీ పోటీ పడినా, కౌంటీల్లో చాలా అనుభవం ఉన్న డాసన్ కే ఇంగ్లాండ్ ఓటేసింది. తను చివరిసారిగా 2017లో సౌతాఫ్రికాపై టెస్టు ఆడాడు. అయితే ఇప్పటివరకు తను మూడు టెస్టులు ఆడగా, కేవలం ఏడు వికెట్లు మాత్రమే పడగొట్టాడు. అయితే దేశవాళీల్లో అతను నిలకడగా రాణిస్తుండటంతో, తిరిగి రీ ఎంట్రీ దక్కింది. నిజానికి లెఫార్మ్ స్పిన్నరైన డాసన్.. వికెట్ కు వికెట్ అక్యూరెట్ గా బౌలింగ్ చేయగలడు. ఇక అతడికి బ్యాటింగ్ సామర్థ్యం కూడా ఉంది. 35 ఏళ్ల డాసన్ ఇప్పటివరకు 212 మ్యాచ్ లు ఆడగా, 371 వికెట్లు తీశాడు. సగటు 31.5 కావడం విశేషం. ఇక బ్యాటింగ్ లో 35కి పైగా సగటుతో 56 ఫిఫ్టీలు, 18 సెంచరీలు కూడా చేశాడు. నాలుగో టెస్టులో డాసన్ ఆడినట్లయితే ఇంగ్లాండ్ లోయర్ ఆర్డర్ మరింత పటిష్టమవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మరోవైపు మూడో టెస్టు మూడో రోజు గాయపడినప్పటికీ, అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్ లో బషీర్ తన ఉనికిని చాటుకున్నాడు. ముఖ్యంగా బ్యాటింగ్ లో రెండు పరుగులు చేసిన బషీర్.. బౌలింగ్ లో మాత్రం కీలక వికెట్ ను సాధించాడు. పదో వికెట్ అయిన మహ్మద్ సిరాజ్ ను ఔట్ చేయడంలో ఇంగ్లాండ్ పేసర్లు చేతులెత్తేస్తే, బషీర్ మాత్రం అతడిని ఔట్ చేసి, జట్టుకు విజయాన్ని ఖాయం చేశాడు. ఎడమ చేతికి కట్టుతోనే తను బ్యాటింగ్, బౌలింగ్ చేయడం విశేషం. మరోవైపు దేశవాళీల్లో నిలకడగా రాణించడంతోనే డాసన్ ని జట్టులోకి తీసుకున్నట్లు ఇంగ్లాండ్ సెలెక్టర్ ల్యూక్ రైట్ స్పష్టం చేశాడు. హాంప్ షైర్ తరపున తను అద్భుతంగా రాణిస్తున్న విషయాన్ని గుర్తు చేశాడు. ఇక గతనెలలో వెస్టిండీస్ తో జరిగిన టీ20 సిరీస్ లోనూ డాసన్ అడాడు. ఈ సిరీస్ లో ఐదు వికెట్లు తీసి ఉమ్మడి అత్యుత్తమ బౌలర్ గా నిలిచాడు. ఇలాంటి ప్రదర్శనే నాలుగో టెస్టులో కొనసాగించాలని తను భావిస్తున్నాడు.

నాలుగో టెస్టుకు ఇంగ్లాండ్ స్క్వాడ్: బెన్ స్టోక్స్ (కెప్టెన్), జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, జాకబ్ బెతెల్, హేరీ బ్రూక్, బ్రైడెన్ కార్స్, జాక్ క్రాలీ, లియామ్ డాసన్, బెన్ డకెట్, ఒల్లీ పోప్, జో రూట్, జేమీ స్మిత్, జోష్ టంగ్, క్రిస్ వోక్స్.



## మూడో స్థానానికి పడిపోయిన ఇంగ్లండ్

లార్డ్స్ టెస్ట్‌లో టీమ్ ఇండియాను 22 పరుగుల తేడాతో ఓడించిన ఇంగ్లండ్ సిరీస్‌లో ఆధిక్యం సాధించినప్పటికీ ఆతిథ్య దేశానికి షాక్ తప్పలేదు. స్లో ఓవర్ రేట్ కారణంగా ఇంగ్లండ్‌పై మ్యాచ్ ఫీజు విధించడమే కాకుండా, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో రెండు పాయింట్లు కోల్పోయింది. దీని కారణంగా ఇంగ్లండ్ జట్టు పట్టికలో మూడో స్థానానికి పడిపోయింది.



## చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ

టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. ఇప్పటికే టీ20, టెస్టులకు రిటైర్మెంట్ ఇచ్చినా, తాజాగా ఐసీసీ విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో సత్తా చాటాడు. ఐసీసీ ఆల్‌టైమ్ టీ20 ర్యాంకింగ్స్‌ను బుధవారం అప్డేట్ చేసింది. విరాట్ టీ20 రేటింగ్స్‌ను ఐసీసీ 897 రేటింగ్ పాయింట్స్ నుంచి 909కి పెంచింది. దీంతో విరాట్ అరుదైన ఘనత సాధించాడు. విరాట్ కెరీర్‌లో టెస్టుల్లో 937, వన్డేల్లో 911 అత్యుత్తమ రేటింగ్స్. తాజాగా టీ 20 ఫార్మాట్‌లోనూ 900 మార్క్ క్రాస్ అయ్యాడు. దీంతో ఐసీసీ ర్యాంకింగ్స్‌లో మురీడు ఫార్మాట్‌లోనూ 900ం రేటింగ్స్ సాధించిన భారత ఏకైక ప్లేయర్‌గా విరాట్ కోహ్లీ రికార్డు సృష్టించాడు. ఇక ఆల్‌టైమ్ టీ20 ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్ ప్లేయర్ డేవిడ్ మలన్ 919 రేటింగ్ పాయింట్లతో టాప్‌లో కొనసాగుతున్నాడు. ఆ తర్వాత స్థానాల్లో 909 రేటింగ్స్‌తో విరాట్, సూర్యకుమార్ యాదవ్ ఉన్నారు. కాగా, 2024 వరల్డ్ కప్ ఫైనల్ తర్వాత విరాట్ కోహ్లీ పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. కెరీర్‌లో 125 టీ20 మ్యాచ్‌ల్లో 137.04 స్ట్రైక్‌రేట్‌తో 4,188 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, 38 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే విరాట్ గతంలో 2017, 2018లో ఐసీసీ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు ఎంపికయ్యాడు. ఇక ఐసీసీ బుధవారం రిలీజ్ చేసిన తాజా ర్యాంకింగ్స్?లో ఇంగ్లాండ్ బ్యాటర్ జో రూట్ (888) మళ్లీ టాప్ ప్లేస్?కు చేరుకున్నాడు. టీమ్‌ఇండియా యంగ్ ప్లేయర్లు యశస్వి జైస్వాల్ (801 రేటింగ్స్) ఒక స్థానం కోల్పోయి ఐదో ప్లేస్?లో కొనసాగుతున్నాడు. పంత్ (779 రేటింగ్స్) 8వ, కెప్టెన్ శుభ్?మన్ గిల్ (765 రేటింగ్స్) 9న ప్లేస్?ల్లో ఉన్నారు. మరోవైపు, బౌలింగ్ విభాగంలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా 901 రేటింగ్స్?తో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. రెండో స్థానంలో ఉన్న కగిసో రబాడ (851 రేటింగ్స్) బుమ్రాకు మధ్య 50 పాయింట్ల తేడా ఉంది. వెస్టిండీస్‌తో జరిగిన పింక్ బాల్ టెస్టులో హ్యాట్రిక్ సహా ఆరు వికెట్లు తీసిన ఆసీస్ పేసర్ స్కాట్ బోలాండ్ ఆరు స్థానాలు ఎగబాకాడు. ఈ క్రమంలో బోలాండ్ ఆరో స్థానంలో నిలిచి కెరీర్‌లో బెస్ట్ ర్యాంకు అందుకున్నాడు. ఆస్ట్రేలియా బౌలర్లు పాట్ కమిన్స్ (3వ), హేజిల్‌వుడ్ (4వ), నాథన్ లైయన్ (8వ), మిచెల్ స్టార్క్ (10వ) స్థానాల్లో కొనసాగుతున్నారు.



## జడేజా బ్యాటింగ్ అద్భుతం: చతేశ్వర్ పుజారా

లార్డ్స్ టెస్ట్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ పోరాడినా 22 పరుగుల తేడాతో ఓటమి తప్పలేదు. ఈ ఓటమి తర్వాత ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా బ్యాటింగ్ గురించి అంతటా చర్చ జరుగుతోంది. స్టార్ ఆల్ రౌండర్ జడేజా మూడో టెస్టు మ్యాచ్‌లోని 2 ఇన్నింగ్స్‌లలో అర్థ సెంచరీలు సాధించాడు. కానీ కీలకమైన చివరి నిమిషాలలో భారీ షాట్లు ఆడటానికి ఆసక్తి చూపలేదు. దీనిపై మాజీ కోచ్ అనిల్ కుంబ్లే, మాజీ క్రికెటర్లు సునీల్ గవాస్కర్, సౌరవ్ గంగూలీ వంటి దిగ్గజాలు జడేజా ఆటతీరుపై ప్రశ్నించారు. జడేజా కొంచెం రిస్క్ తీసుకోకూడదా? అని ప్రశ్నలు లేవనెత్తారు. హీరోచితంగా పోరాడినా మనకు అనుకూల ఫలితం రాకపోవడంతో జడేజాపై విమర్శలు, ప్రశ్నలకు చతేశ్వర్ పుజారా సమాధానం ఇచ్చాడు. జడేజా తన సంపూర్ణ మద్దతు ప్రకటించాడు. పిచ్ పరిస్థితి, మ్యాచ్ లో భారత కండీషన్ బట్టి జడేజా ఎలా బ్యాటింగ్ చేశాడని స్పష్టం చేశాడు. ఆ సమయంలో పరిస్థితికి తగ్గట్లుగా ఆడినా, జడేజా వేగంగా ఆడలేకపోయాడు. అసలే బంతి మెత్తబడింది. పిచ్ కూడా నెమ్మదిగా ఉంది. పైగా, అతనితో మరో ఎండ్ లో టెయిలెండర్లు బ్యాటింగ్ చేస్తున్నారు. అలాంటి పరిస్థితిలో, తక్కువ టార్గెట్ కావడంతో ఇంగ్లాండ్ బౌలర్ల సహనాన్ని పరీక్షిస్తూ బ్యాటింగ్ చేశాడు. వీలు చిక్కినప్పుడు ఓవర్ కు ఓసారి స్ట్రైక్ రొటేట్ చేస్తూ బౌలర్లు తక్కువ బంతులు స్ట్రైకింగ్ తీసుకునేలా బ్యాటింగ్ ఆడాడు. అవకాశం వచ్చినప్పుడు వేగంగా ఆడాలని జడేజా భావించి ఉంటాడు. అతను పరిస్థితులను అర్థం చేసుకుని తెలివిగా బ్యాటింగ్ చేశాడని' అన్నారు. మిడాఫ్, కవర్స్ మధ్య ఖచ్చితంగా ఎక్కువ స్పేస్ ఉందని, ఆ వైపు జడేజా బంతిని తరలించాలని చూసే ఛాన్స్ ఉందని పుజారా అంగీకరించాడు. వాస్తవానికి ఇంగ్లాండ్ బౌలర్లు ఆ లెంగ్త్‌లో బౌలింగ్ చేయలేదని, దానివల్ల జడేజాకు ఆ దిశగా ఆ షాట్ ఆడటానికి వీలు కాలేదని అన్నాడు. బంతి మెత్తబడినప్పుడు అలా ఆడటం కూడా ఈజీ కాదు. జడేజా టెక్నిక్ ఇప్పుడు గతంలో కంటే మెరుగైంది. అతను ఇప్పుడు స్పిన్‌ను మాత్రమే కాకుండా, ఫాస్ట్ బౌలర్లను సైతం సమర్థవంతంగా ఎదుర్కొని బ్యాటింగ్ చేస్తున్నాడని జడేజాపై ప్రశంసలు కురిపించాడు. రవీంద్ర జడేజా తాజాగా టెస్ట్ సిరీస్‌లో ఇప్పటివరకు 6 ఇన్నింగ్స్‌లలో 109 సగటుతో ఏకంగా 327 పరుగులు చేశాడు. జడేజా వరుసగా 4 టెస్ట్ ఇన్నింగ్స్‌లలో హాఫ్ సెంచరీలు చేశాడు. తన కెరీర్‌లోనే బెస్ట్ ఫామ్‌లో ఉన్నాడని ఇది నిరూపిస్తుంది. అది కూడా ఇంగ్లాండ్ గడ్డమీద స్టార్ బ్యాటర్లకు మాత్రమే సాధ్యమయ్యే రికార్డు ఇదిసిరీస్‌లో చివరి టెస్ట్ మాంచెస్టర్ వేదికగా రవీంద్ర జడేజా నుండి మరో మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనను భారత అభిమానులు ఆశిస్తున్నారు. స్టార్ బ్యాటర్లతో పోటీ పడి ఆల్ రౌండర్ జడేజా పరుగులు సాధిస్తున్నాడు.

# ఆగస్ట్‌లో రాజాసాబ్ ఫస్ట్ సింగిల్





ఇండియన్ సినీ ఇండస్ట్రీలో ప్రభాస్‌కి ఉన్న స్థానం ప్రత్యేకమైనది. 'బాహుబలి' తర్వాత ఆయన సెలబ్రిటీ- స్టేటస్ అంతర్జాతీయంగా పెరిగింది. దీంతో ఆయన ప్రతి సినిమా మీదా అభిమానుల్లో, ట్రేడ్ వర్గాల్లో విపరీతమైన అంచనాలు నెలకొంటున్నాయి. ప్రస్తుతం ఆయన నటిస్తున్న మాస్ ఎంటర్-టైనర్ 'ది రాజా సాబ్' మూవీ కోసం ప్రేక్షకులు ఎంతో అత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఈ మూవీ నుండి రీసెంట్‌గా విడుదలైన టీజర్‌లో ప్రభాస్ విభిన్న లుక్స్‌తో, కామెడీ, హీరోయిజం రెండు చూపించి అంచనాలు రెట్టింపు చేశాడు. మారుతి ప్రభాస్‌తో ఏదో అద్భుతం చేస్తున్నాడు అని క్లియర్‌గా అర్థం అవుతుంది. ఇందులో మాళవిక మోహన్, నిధి అగర్వాల్,రిద్ధి కుమార్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. కాగా ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా, తాజాగా ఈ మూవీ నుంచి ఇప్పుడు మరో ఆసక్తికర అప్‌డేట్ బయటికి వచ్చింది. అదే ఫస్ట్ సింగిల్ గురించి. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, 'ది రాజా సాబ్' నుంచి ఫస్ట్ సింగిల్‌ను ఆగస్ట్ మొదటి వారంలో విడుదల చేయాలని చిత్రబృందం భావిస్తోంది. ఇది ప్రభాస్ పైనే డిజైన్ చేసిన సోలో మాస్ సాంగ్ అని సమాచారం. ప్రస్తుత టాలీవుడ్ ట్రెండ్‌ను బట్టి చూస్తే, థమన్ సాగే మాస్ బీట్, విజువల్స్‌తో ఈ పాటకు మంచి వర్షన్ వచ్చే అవకాశం ఉందట. ఇటీ-వలే విడుదలైన టీజర్‌కి మాస్ రెస్పాన్స్ రాగా, థమన్ అందించిన మ్యూజిక్‌కి ప్రత్యేకంగా ప్రశంసలు లభించాయి. ఇదే ఊపులో, తాజాగా వినిపిస్తున్న బజ్ ప్రకారం ప్రభాస్‌పై ప్రత్యేకంగా తెరకెక్కిన సోలో సాంగ్‌కు కూడా, తన మాస్ మేజిక్‌ని చూపించబోతున్నారట.

## ఏ సినిమాలో నటించకున్నా హిట్ కొట్టబోతున్నా

### బాహుబలి రీ రిలీజ్ పై రానా వ్యాఖ్య

రాజమౌళి సృష్టించిన కలాఖండం బాహుబలి మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అక్టోబర్ 31న దీన్ని ప్రేక్షకుల ముందుకు తెస్తున్నారు. అయితే రెండు పార్టులను కలిపి ఒకే దాంట్లో చూపిస్తామని ఇప్పటికే రాజమౌళి ప్రకటించారు. రెండు పార్టులు అంటే రన్ టైమ్ భారీగా ఉంటుందనే ప్రచారం మొదలైంది. కొందరేమో 5 గంటలు ఉంటుందని.. ఇంకొందరేమో 4 గంటలకు పైగా ఉంటుందని పోస్టులు పెడుతున్నారు. మరీ అన్ని గంటలు అంటే థియేటర్లలో ప్రేక్షకులు చూస్తారా అంటూ నెగెటివ్ టాక్ స్ప్రెడ్ అవుతోంది. ఈ టైమ్ లో హీరో రానా స్పందించారు. ఆయన నిర్మాతగా వ్యవహరించిన 'కొత్తపల్లిలో ఒకరోజు' మూవీ 18న రిలీజ్ కాబోతోంది. రానా వరుసగా ప్రమోషన్లలో పాల్గొంటున్నాడు. ఓ ఇంటర్వ్యూలో బాహుబలి రన్ -టైమ్ గురించి ప్రశ్న ఎదురవగా స్పందించాడు. 'రన్ టైమ్ ఎంత ఉన్నా నాకు హ్యాపీనే. ఎందుకంటే నేను ఈ ఏడాది ఎలాంటి సినిమాలు చేయకపోయినా నాకు బ్లాక్ బస్టర్ రాబోతోంది. కొందరేమో 5 గంటలు అంటూ పోస్టులు పెడుతున్నారు. అన్ని గంటలు ప్రేక్షకులు సీట్లలో కూర్చుంటారా లేదా అన్నది సందేహమే. కానీ రాజమౌళి ఏం చేసినా ఆలోచించే చేస్తారనే నమ్మకం నాకుంది. రన్ టైమ్ గురించి నాకు ఎలాంటి క్లారిటీ లేదు. దాని గురించి రాజమౌళికే తెలియాలి. ఆయన నాకేం చెప్పలేదు. రన్ -టైమ్ విషయంలో ఎలాంటి టె-న్షన్ పడాల్సిన అవసరం లేదు. ప్రేక్షకులను దృష్టిలో ఉంచుకునే రాజమౌళి డిజైన్ చేస్తారు అంటూ తెలిపాడు. అక్టోబర్ 31న ది బాహుబలి-ఎపిక్ పేరుతో సినిమాను రిలీజ్ చేయబోతున్నారు. బాహుబలి రెండు పార్టుల్లోని కథకు ఎక్కడా భంగం కలగకుండా ఒకే సినిమాగా తీసుకువచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు.





## ఓటిటికి రెడీ అవుతున్న తమ్ముడు

వరుస ఫ్లాపులతో సతమతమవుతున్న నితిన్.. ఈసారి కెరీర్‌లో నిలబడాలంటే ఖచ్చితంగా హిట్ కొట్టాలనే ఉద్దేశంతో 'తమ్ముడు' సినిమాకు ఓకే చెప్పారు. కానీ దర్శకుడు వేణు శ్రీరామ్ తెరకెక్కించిన ఈ మూవీ ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. వర్ష బొల్లమ్మ - సప్తమి గౌడ హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం, జూలై 4న థియేటర్లలో విడుదలై మిక్స్‌డ్ టాక్‌తో కలెక్షన్ల పరంగా బలహీనపడింది. ఈ మూవీతో హిట్ కొట్టాలని అనుకున్న నితిన్ కలలు కల్లలయ్యాయి. బాక్సాఫీస్ జర్నీ ప్రారంభించినప్పటి నుంచి ఒక్కసారి కూడా ఈ చిత్రం పాజిటివ్ రిజల్ట్ చూపించలేకపోయింది. కీలకమైన వీకెండ్‌లోనూ కనీస కలెక్షన్ కూడా రాలేదు. దీంతో, చిత్రబృందం త్వరగానే ఓటీటీ రిలీజ్‌కు మారుతున్నట్లు- తెలుస్తోంది. ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఆగస్టు 1 నుంచి స్ట్రీమింగ్ కి వచ్చేస్తుందిని తెలుస్తుంది.



## వార్-2పై పెరుగుతున్న అంచనాలు

డిఫరెంట్ రోల్‌తో ఎన్టీఆర్ బాలీవుడ్ ఎంట్రీ ఆడియన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న స్పై యాక్షన్ థ్రిల్లర్ 'వార్ 2'. 2019లో హృతిక్ రోషన్, -టైగర్ ష్రాఫ్ కాంబినేషన్‌లో వచ్చిన మూవీ భారీ హిట్ అయ్యింది. అదే సిరీస్‌కు ఇది సీక్వెల్. ఈసారి కథ మరింత ఇంటెన్స్‌గా ఉండబోతుందన్న అంచనాలు ఉన్నాయి. హృతిక్ మళ్లీ రా ఏజెంట్ మేజర్ కబీర్ ధాలివాల్ పాత్రలో కనిపించబోతుండగా, ఎన్టీఆర్ తొలిసారిగా హిందీ లో పెద్ద స్కోప్ ఉన్న ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నాడు. ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా, అలాగే, యష్ రాజ్ ఫిలిమ్స్ అధినేత ఆదిత్య చోప్రా ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఇక కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీ నుంచి, అభిమానుల ఎదురు చూపులకు చెక్ పెడుతూ తాజాగా మరో ఆసక్తికర అప్‌డేట్ వచ్చేసింది. ఈ భారీ ప్రాజెక్ట్ నుంచి కౌంట్‌డౌన్ పోస్టర్ విడుదలై బజ్ పెంచింది. తాజాగా విడుదలైన ఈ కౌంట్‌డౌన్ పోస్టర్‌లో ఎన్టీఆర్ పవర్‌ఫుల్ లుక్‌లో కనిపించారు. మాస్క్‌తో, టెన్నింగ్ గ్లాస్‌లు ధరించి, బ్లాక్ గేర్‌లో కనిపించిన ఎన్టీఆర్ లుక్ ఫ్యాన్స్‌కి ఫుల్ మాస్ హై ఇచ్చింది. ఆయన ఎక్స్ వేదికగా ఈ పోస్టర్‌ను పంచుకోవడం కూడా మరో హైలైట్. ఇక అభిమానులు 'విలన్ అయినా వీర్‌గా ఉన్నాడు', 'డార్క్ షేడ్స్‌లో ఎన్టీఆర్ ఓ రేంజ్' అంటూ కామెంట్లతో సోషల్ మీడియాలో ముంచెత్తుతున్నారు.

## రవితేజకు పితృవియోగం

### రాజగోపాల్ మృతికి పలువురు సంతాపం



టాలీవుడ్‌లో మరో విషాదం నెలకొంది. మాస్ మహారాజా రవితేజ తండ్రి రాజగోపాల్ రాజు (90) మంగళ వారం రాత్రి కన్నుమూశారు. గత కొంత కాలంగా వయో భారం, అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఆయన హైదరాబాదులోని రవితేజ నివాసంలో తుది శ్వాస విడిచారు. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు వారి కుటుంబ సభ్యులకు సోషల్ మీడియా ద్వారా తమ సంతాపం తెలిపారు. రవితేజ తండ్రి భూపతి రాజు రాజగోపాల్ వృత్తి రీత్యా ఫార్మసిస్ట్ గా పని చేసేవారు. ఈ నేపథ్యంలో ఆయన పలు ప్రాంతాలలో ఉద్యోగం చేయాల్సి రావడంతో తాను అనేక ప్రాంతాలు చిన్నప్పుడే తిరగాల్సి వచ్చిందని రవితేజ పలు సందర్భాలలో పంచుకున్నారు. అలా అనేక ప్రాంతాలలో పనిచేస్తూ రావడంతోనే రవితేజకు అనేక యాసలు ఒంటబట్టాయని కూడా సన్నిహితులు చెబుతూ ఉంటారు. ఇక రాజగోపాల్ రాజుకు ముగ్గురు కుమారులు రవితేజ, రఘు, భరత్ రాజు. ఇక భూపతి రాజు రాజగోపాల్ రాజు స్వగ్రామం ఆంధ్ర ప్రదేశ్ లోని జగ్గంపేట. మెగాస్టార్ చిరంజీవి సహా చాలా మంది ప్రముఖులు రవితేజ తండ్రి మృతికి సంతాపం తెలియ జేస్తున్నారు. ఈ సందర్భంగా చిరంజీవి తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా.. సోదరుడు రవి తేజ తండ్రి రాజ గోపాల్ రాజు గారి మరణవార్త విని చాలా బాధపడ్డాను. ఆయన్ని ఆఖరిసారిగా వాల్తేర్ వీరయ్య సెట్లో కలిశాను. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబానికి నా హృదయ పూర్వక సానుభూతి తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను అని మెగాస్టార్ చిరంజీవి ఓ పోస్ట్ సైతం పెట్టారు.

## తల్లిదండ్రులైన కియారా, సిద్ధార్థ దంపతులు



బాలీవుడ్ స్టార్ కపుల్ కియారా అద్వానీ మరియు సిద్ధార్థ్ మల్హోత్రా దంపతులు తల్లిదండ్రులయ్యారు. మంగళవారం రాత్రి నటి కియారా అద్వానీ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ముంబైలోని హెచ్.ఎన్. రిలయన్స్ ఆసుపత్రిలో కియారా ప్రసవించినట్లు బాలీవుడ్ మీడియా వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు- వైద్యులు తెలిపారు. ఇక కియారా, సిద్ధార్థ్ తల్లిదండ్రులు అవ్వడంతో వారికి బాలీవుడ్ ప్రముఖులతో పాటు సన్నిహితులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తాము తల్లిదండ్రులైన విషయాన్ని కియారా-సిద్ధార్థ్‌లు సోషల్ మీడియాలో తెలుపుతూ.. మా హృదయాలు ఆనందంతో నిండిపోయాయి, మా ప్రపంచం పూర్తిగా మారిపోయింది. మాకు ఒక ఆడపిల్ల పుట్టింది, ఇది నిజంగా దేవుడిచ్చిన వరం అంటూ ఈ జంట రాసుకొచ్చింది. షేర్షా' సినిమా టైంలో ప్రేమలో పడిన ఈ జంట 2023 ఫిబ్రవరిలో పెళ్లి చేసుకుంది. అయితే ఈ ఏడాది ఫిబ్రవరి 28న తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు- కియారాతో పాటు- సిద్ధార్థ్ మల్హోత్రా సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. సినిమాల విషయానికి వస్తే.. కియారా ప్రస్తుతం హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో వస్తున్న వార్ 2 చిత్రంలో నటిస్తుంది. సిద్ధార్థ్ మల్హోత్రా జాన్వీ కపూర్‌తో కలిసి పరమ్ సుందరి అనే సినిమాలో నటిస్తున్నాడు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463